సంపుటం 12 సంచిక 271 రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

24—10 1959 హైదరాబాదు శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు

101039

మారుతున్న కామన్వెల్తు స్వరూపం

కొత్తఢిల్లీ, అక్టోబరు 23. కామన్వెల్తు వస్తుతం వలె రూపొందుటకు భారతదేశం అతి ప్రధానమయిన పాత్ర వహించినదని భారత దేశములోని బ్రిటిష్ హైకమీషనర్ మాక్డొనాల్డు వస్తుతించారు. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరుణంలో అనగా 1947 కామన్వెల్తులో చేరకుండా ఉండటానికి నిర్ణయించుకొని ఉంటే దానివెనువెంట స్వాతంత్ర్యం పొందిన ఇతర కామన్వెల్తు సభ్యత్వ రాజ్యాలు గూడా వేరుగా ఉండిపోయేవని అన్నారాయన. ఇండియా రోటరీ క్లబ్‌లో మారుతున్న కామన్ వెల్తు అను అంశంపై మాట్లాడుతూ మాక్డొనాల్డు పై అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు.

ఫార్మోజాపై యుద్ధం సహించబడదు

ఆగస్టా జార్జియా, అక్టోబరు 23: ఫార్మోజాను ఆక్రమించుకొనడానికి కమ్యూనిస్టు చైనా చేసే ఏ ప్రయత్నాన్నయినా ప్రపంచ కమ్యూనిస్టేతర రాజ్యాలు అంతర్జాతీయ శాంతికి ప్రమాదంగా భావించ గలవని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ తమవిశ్వాసాన్ని వ్యక్తీకరించారు.

ఫార్మోజాను స్వతంత్ర రాజ్యంగా నలుబదికి పైగా దేశాలు గుర్తిస్తున్నవని అన్నారుపీరు. కమ్యూనిస్టు చైనా బలప్రయోగం ద్వారా నయినా ఫార్మోజాను ఆక్రమించడాన్ని సోవియట్ ప్రధాని బలపరుస్తున్నాడన్న వార్తపై ఐక్ పైవిధంగా అన్నారు-

లడాక్ ప్రాంతంలో భారత గస్తీదళంపై చైనీస్ సైనికుల దాడి

డిసెంబరులోగ శిఖరాగ్ర చర్చలు?

తానెప్పుడైనా సిద్ధమేననీ, అయితే ముందుగా పాశ్చాత్య నాయకుల సమావేశం జరగాలనీ ఐక్

అగస్టా[జార్జియా], అక్టోబర్ 23

పాశ్చాత్య మిత్ర రాజ్యాల అభిప్రాయాలన్నీ ఏకోన్ముఖమైతే ఎప్పుడంటే అప్పుడు తాను ప్రాచ్యపాశ్చాత్య రాజ్యాధినేతల శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి సిద్ధమేనని గతరాత్రి విలేఖరుల గోష్ఠిలో ఐసెన్‌హోవర్ ప్రకటించాడు.

ఏమైనా శిఖరాగ్ర సమావేశానికి ముందు పాశ్చాత్య మిత్ర రాజ్యాల అభిప్రాయాల క్రోడీకరణ జరగాలంటూ ఐసెన్‌హోవర్ డిసెంబరులోగా రష్యాప్రధాని నికిటాక్రుశ్చేవ్‌తో శిఖరాగ్ర చర్చలకు పూనుకోవాలని తాను వ్యక్తిగతంగా పాశ్చాత్య రాజ్యాల వారందరికీ ప్రాస్తావన్నాడు. ఇందుకు తేదీ నిర్ణయం ఏమీ ప్రధానం కాదుగాని అధినేతల సమావేశంలో పాశ్చాత్య రాజ్యాలన్నీ ఐకమత్యంతో మెలగడం అవసరమని ఐక్ భావించాడు. బ్రిటిష్, ఫ్రెంచి, పశ్చిమజర్మనీ అధివాయకులతో తానెప్పుడైనా పైచర్చలకు సిద్ధమేనని ఐక్ తెలిపాడు-

ఐక్ యీవారంలో మామూలుగా జరుగాల్సిన విలేఖరులగోష్ఠి వాయిదా వేసుకున్నందున నిన్న అగస్టాగోల్ఫ్ క్లబ్‌కు కొద్ది దూరంలో ఉన్న ఒక హోటల్ బాల్‌రూంలో యీగోష్ఠి ప్రారంభిస్తూ తాను ప్రకటించే విశేషాలేమీ లేవన్నాడు.

పాశ్చాత్య అగ్రనేతల సమావేశం ఆలస్యమైనకొద్దీ శిఖరాగ్ర సమావేశం ఆలస్యం కాగలదనికూడా ఐక్ అన్నాడు-

డిసెంబరులో చర్చలకు రష్యా అంగీకారం

ప్యారిస్, అక్టోబరు 23: నిన్న ప్యారిస్‌లోని రష్యా రాయబారి శిఖరాగ్ర సమావేశాన్నిగురించి ప్రకటన చేస్తూ తమ ప్రభుత్వం డిసెంబరులో చర్చలకు సిద్ధమేనని తెలిపాడు- [ఇది ఆధారంగా వేసిన ప్రశ్నలకే ఐసెన్‌హోవర్ పైఅభిప్రాయాలు వెల్లడించాడు.]

అయితే ఫ్రెంచి ప్రభుత్వం మాత్రం శిఖరాగ్ర సమావేశం వచ్చే వసంతకాలంకన్న ముందు జరుగరాదని అభిప్రాయాన్ని వెల్లడించింది

క్రిస్టమస్‌లోగా డిగాల్-క్రుశ్చేవ్ సమావేశం ?

రష్యా రాయబారి సెర్జిఎ విన్‌గాడో ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ కోవిడి ముర్విల్‌తోను, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తోను, ప్రధాని డెబ్రేతోనూ గత రెండు దినాలుగా చర్చలు జరిపిన అనంతరమే శిఖరాగ్ర సమావేశాన్నిగూర్చి ప్రకటన నిన్న శాంతించాడు- బహుశా ప్యారిస్‌లో నికిటాక్రుశ్చేవ్, డిగాల్‌ల సమావేశం క్రిస్టమస్‌లోగా సంభవించవచ్చునని ఫ్రెంచి ప్రభుత్వానికి నన్నిహితవర్గాల వారన్నారు. అయితే యీ విషయములో ప్రశ్నలకునవ్వుతూ జవాబిస్తూ రష్యా రాయబారి ఎప్పుడు ప్యారిస్‌కు క్రుశ్చేవ్ వచ్చేది లేనిదీకూడా తాను చెప్పజాలనన్నాడు- క్రుశ్చేవ్ రాకను గూర్చి కన్న శిఖరాగ్ర సమావేశాన్ని గూర్చి ఎక్కువగా చర్చించారా అన్న ప్రశ్నకాతడు బహుశా కావచ్చు అన్నాడు-

హాయిదాబాదు ప్రాంతీయ పరిశోధనాలయం దశవార్షికోత్సవం

వసంతరు 7, 8 తేదీలలో జరుగుతుంది. మొదటిరోజు ప్రత్యేకావాహుతులకు, మరువాడు ప్రజలకు విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది.

నేపాల్-రష్యా సహాయతా ఒడంబడిక

త్వరలో 14 మంది రష్యన్ నిపుణుల రాక

ఖాట్మండు, అక్టో 23

నేపాల్, రష్యాలమధ్య కుదిరిన సహాయతా ఒడంబడిక ప్రకారం రష్యానుండి 30 మిలియన్ రూబుల్స్ విలువగలిగిన పరికరాలతో 14 మంది రష్యా నిపుణులు నేపాల్ చేరుకొని చక్కెర, సిగరెటు ఫ్యాక్టరీల నిర్మాణం. అనువత్రి, రోడ్డు సర్వే ఏర్పాట్లు నిర్వహిస్తారు.

ఈ యేడాది, వచ్చే యేడాది యీ ఒప్పందం ప్రకారం నేపాల్‌కు 22 వేలపౌండ్లస్టర్లింగ్ విలువగల యంత్రాలు సప్లయి అవుతాయి. ఈ విలువను నేపాల్ రూపాయలలో రష్యా ప్రభుత్వానికి నేపాల్ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆ చెల్లింపు అయినా నేపాల్‌లో పని చేసే రష్యా నిపుణుల జీతాల రూపంలో ఉంటుంది.

మీరాలం చెరువువద్ద జూ నిర్మాణం ప్రారంభం

హైదరాబాద్, అక్టో 23

మీరాలం చెరువువద్ద 300 ఎకరాల ప్రదేశంలో దాదాపు 45 లక్షల వ్యయంతో పార్కులు, ఉద్యానవనంతోపాటు జంతు ప్రదర్శనాలయ నిర్మాణానికి శ్రీకారం ప్రారంభించబడింది.

ప్రవారీ గోడల నిర్మాణం, రోడ్లు, ఉద్యానం, పార్కుల ఏర్పాట్లకై రెండర్లు కోరబడ్డాయి.

తృతీయ ప్రణాళికాంతానికి యీ మొత్తం పథకం నిర్మాణం పూర్తవుతుంది. దీనిపై సుమారు 3 లక్షలు ఖర్చు అంచనావేశారు.



ఈమధ్య ఢిల్లీలో జరిగిన ఇండో-పాకిస్తాన్ మంత్రివర్గ స్థాయి సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన పాక్ ప్రతినిధి వర్గానికి కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్ సన్మానాన్ని ఏర్పాటు చేశారు.

కేరళలో సహకార వ్యవసాయ సంఘాలు

త్రివేండ్రం, అక్టో 23

వాలుగువేల మూడువందల డెబ్బది మంది సభ్యత్వంకల 45 సహకార వ్యవసాయసంఘాలు రెండవప్రణాళిక తొలిమూడు సంవత్సరాలలో కేరళలో ఏర్పడినవి. ఇవి 4722 ఎకరాల భూమిని 84 గ్రామాలలో సేద్యం చేశాయి.

పాక్ రాజధాని మార్పిడి సంరంభం

కరాచీ, అక్టోబర్ 23

పాకిస్తాన్ ప్రభుత్వం తన రాజధానిని మారుస్తున్న సందర్భంగా మూడు వందల యాభై మంది ప్రభుత్వోద్యోగులు వారి కుటుంబాలు, వస్తు సామగ్రులతో మొట్టమొదటి రైలు నిన్న ఉదయం రావల్పిండి చేరుకున్నది. ఈ లోగా ప్రభుత్వాధికారులు రిక్షాల్లో కొన్ని రైళ్లు రావల్పిండి చేరుకున్నాయి కూడా.

17 గురి వధ, మరి కొందరికి గాయాలు

తమ భూభాగంలోకి భారతబృందమే చొచ్చుకొనివచ్చి ఘర్షణకు దిగినదని చైనా వాదన

నిర్బంధితుల విడుదలకు భారత ప్రభుత్వ డిమాండు

న్యూఢిల్లీ, అక్టో 23

దక్షిణ లడాక్‌లోని చాంగ్‌చెన్మోలోయలో చైనీస్ సాయుధ పటాలం ఒకటి ప్రవేశించి పదిహేడుమంది భారతీయ గస్తీ పోలీసుల వధించి, మరోముగ్గురిని తీవ్రంగాగాయపరచింది- ఈప్రాంతం భారత సరిహద్దులో దాదాపు 40 మైళ్ళలోపు గలదు.

అక్టోబరు 21వ తేదీన చైనీస్‌పైనికులు భారతీయ గస్తీ పోలీసులతో ఘర్షణ పడినారు. గస్తీనుండి తిరిగి రానట్టి ఇద్దరు పోలీసులను వెదకుటకై మరునాడు భారతగస్తీదళం కోంగ్ కా కనుమవైపు వెళ్ళగా కొండశిఖరం నుండి చైనీస్ సైనికులు హఠాత్తుగా తీవ్రంగా కాల్పులు సాగించారు. ఈ సంఘటన మన పోలీసు బృందాన్ని విస్మయపరచివేసింది. వీరు స్వయం రక్షణకై తిరిగి కాల్పులు సాగించారు- చైనీస్ సైనికులు గ్రనేడ్‌లను, ఫిరంగులను ఉపయోగించారు-

ఢిల్లీలోని చైనా రాయబారి పాన్ అలని సేటి ఘాయత్యం విదేశాంగ వ్యవహారాల మంత్రాంగం విలిచి భారత భూభాగంలోనికి చైనీస్ సైనికులు చొచ్చుకొనివచ్చి ఈ అకృత్యానికి దిగడంపై తీవ్రమైన ఆక్షేపణను అందజేసింది-

చైనీయులు అరెస్టుచేసిన భారత పోలీసుల వెంటనే విడుదల చేయాలని ఆ ప్రాంతంనుండి చైనీస్ సైనికులు ఉపసంహరింపబడాలని భారత ప్రభుత్వం కోరినది- ఈ ఘర్షణ వార్త పసిపవు గస్తీ కేంద్రమైన పాంగ్‌సాలు నుండి అందినది- ఇది ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి 15 మైళ్ళ దేరువలోగలదు- అక్కడికి పోలీస్ పార్టీలోని కొందరు సభ్యులు ఒక పి-ఎస్-పి- ర్యాంక్ ఆఫీసర్‌తోసహా తిరిగి వచ్చారు-

తప్పిపోయిన గస్తీ పోలీస్‌ల వెదకుటకై వెళ్ళిన బృందంలో 60 మంది కలరు. వీరిలో ఎందరిని చైనీస్ సైనికులు ఖైదీలుగా పట్టుకున్నది ఇంకా తెలియరాలేదు-

ఎంతమంది ఈ ఘర్షణలోగాయపడినది వివరాలుఅందలేదు- భారతపోలీసులపద్ద రైఫిళ్ళు మాత్రమే ఉన్నాయి- వారు పరిహద్దులో కావలా విధి నిర్వర్తిస్తున్నారు- సరిహద్దులరక్షణ బాధ్యతను సైన్యం తీసుకొన్నా ఇంకా ఇక్కడ వీరే ఈ డ్యూటీ నిర్వహిస్తున్నారు-

స్పుంగర్ వరమ్సుమరియుకుర్నాక్ కోటకు ఉత్తరదిశ నుండి లడాక్‌లో ఈ చైనీస్ సైనికులు ప్రవేశించారని చెప్పబడుతున్నది- భారత ప్రధాని నెహ్రూ ఈ ప్రదేశాల పైనే చైనీస్ సైనికులు దురాక్రమణ జరిపారని పార్లమెంటువారి నివేదికలో ప్రస్తావించి ఉన్నారు- ఈ ప్రదేశంలో చైనీస్ బలం పెంచబడినది. ఈ ప్రదేశంలోగల లాచాక్‌లా కనుమకు పశ్చిమాన 45 మైళ్ళ దూరంలో గల చాంగ్ చెన్మో లోయలోని హాట్ స్ప్రింగ్స్‌వద్ద భారతీయ గస్తీ బృందం దాదాపు 60, 70 మంది కలరు- అక్కడికి సమీపంలోగల కోంగ్‌కా కనుమవైపు వెళ్లిన ఇద్దరు గస్తీ పోలీసులు తిరిగి రావందున ఈ ప్రధాన బృందంలోని కొందరు వారిని వెదకడానికయి వెళ్ళారు- అక్టోబర్ 21వ తేదీన ఉదయం అంతకు ముందటిరోజు కావలానివారికయి గాలించారు. వీరిపై ఆకస్మాత్తుగా చైనీస్ సైనికులు కొండశిఖరంనుండి కాల్పులు సాగించడంతో స్వయం రక్షణకయి తిరిగి కాల్పులు జరిపారు- చైనీస్ బలం అధికంగా ఉండటం వల్ల 17 గురు భారతీయ పోలీసులుమరణించడం ముగ్గురు తీవ్రంగా గాయపడటం జరిగినది-

విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఈప్రాంతంలో సరిహద్దుగూర్చి చైనాకు ఈ వరకే భారత ప్రభుత్వం తెలిపినదని సాంప్రదాయ సిద్ధమైన సరిహద్దు రేఖను చైనీయులు అంగీకరించ ఈ ప్రదేశములో తమ బలాలం కేంద్రీకరించడం ప్రారంభించారని అన్నారు. భారత ప్రభుత్వం ఈ ప్రదేశంలో సైన్యాన్ని ఉంచలేదు. పోలీస్ బృందమేళకసంవత్సరాలవలె కావలా విధుల నిర్వర్తిస్తున్నది.

చైనీస్ మెమోరాండం

అక్టోబర్ 21వ తేదీనవేశఘర్షణను గూర్చి భారత ప్రభుత్వానికి తొలి సమాచారం అందినది. ఇది రాలా

చివరి పేజీ చూడుడు

బ్రహ్మచారులకే పోలీసు శాఖలో ప్రవేశం

తర్వాత రెండేళ్ళకు పెళ్లాడవచ్చు

భోపాల్, అక్టో 23

కానిస్టేబిల్స్, సబ్సిడ్ పెట్టర్లు, డి-ఎస్-పి లపదవులకు పెళ్ళి అయినవారిని రికూటు చేసుకోరాదన్న ప్రతిపాదనను ప్రస్తుతం మధ్యప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది- రెండేళ్ళ ప్రొబేషనరీ పీరియడ్‌లో వారు పొందవలసి ఉన్న కఠిన శిక్షణ దృష్ట్యా యీ ప్రతిపాదన అవసరమవుతున్నట్లు మధ్య ప్రదేశ్ ఐ. జి- పి- కె. ఎఫ్. రుస్తుంజీ అన్నారు. ఆ రెండేళ్లూ గడచిన తర్వాత వాళ్లు పెళ్ళిళ్ళు చేసుకోవచ్చు-

ప్రభుత్వ కంట్రోలుకు అతీతంగ సాహిత్యం అభివృద్ధి చెందాలి

సాహిత్య అకాడమీలు విస్తృత ప్రయోజనాల సాధించలేదని కాకాసాహెబ్ కలేల్కర్

అహ్మదాబాద్, అక్టో 23

సాహిత్యాన్ని ప్రభుత్వ కార్యకలాపాలను ప్రభుత్వం కంట్రోలు చేయడం సాహిత్య సక్రమాభివృద్ధికి దోహదకరం కాదని ఇందువల్ల అవాంఛనీయ పరిణామాలు ఏర్పడే అవకాశం ఉన్నది కనుక సాహిత్య వేత్తలంతా స్వతంత్రమైన అఖిల భారత సాహితీ సంస్థ నొకదాన్ని ఏర్పరచుకొనడం శ్రేయస్కరమని ప్రఖ్యాత గాంధేయ రచయిత కాకా సాహెబ్ కలేల్కర్ అన్నారు.

దేశంలోని అన్నిభాషల సన్నిహిత పరచగలసంస్థ ఇప్పటివరకు ఏదీలేదని కావున ఇట్టి సంస్థ నిర్మాణం తగునని అన్నారు వీరు. ప్రభుత్వం ఏర్పరచి నిర్వహించే సాహిత్య అకాడమీలాంటి సంస్థలు అంత ఉపయోగకరమైనవి కావన్నారు-

73 సంవత్సరాల వయస్సుగల ఈ మహారాష్ట్ర పండితుడు నేటి పాయంత్రం గుజరాతీ సాహిత్య పరిషత్తు 20వ సమావేశ అధ్యక్షోపన్యాసంలో పైఅభిప్రాయాన్ని ప్రకటించారు-

ప్రజా జీవితం మరియు కార్యకలాపాలపై ప్రభుత్వ అజమాయిషీ పెరుగుతున్న ఈ రోజుల్లో సాహిత్య రంగములో ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తిగా కాదనలేమని ఐతే దీని బాగోగులు దీనికే ఉన్నాయన్నారు-

భారత ప్రభుత్వం ఏర్పరచిన సాహిత్య అకాడమీని ప్రస్తావిస్తూ దీనికి అంతరంగిక స్వతంత్ర ప్రతిపత్తిఉన్నా వివిధ కారణాలవల్ల ప్రభుత్వ పోషకత్వపు ఛాయలో ఇది దీని కాళ్లు బాగా రాణించలేకపోతున్నవని అన్నారు- ప్రభుత్వం నుండి లభించే ఆర్థిక సహాయం అధికార గౌరవాలపొందే ఈ సంస్థనుండి పలుపూర్తిగా దూరంగా ఉండలేదని దేశబహుళప్రయోజనాలదృష్ట్యాభారతీయ భాషలన్నింటి సాన్నిహిత్యాన్ని అధికం చేసేందుకు ప్రఖ్యాత సాహితీ వేత్తలతో కూడుకొన్నస్వతంత్ర సంస్థ అవసరమని కాకాసాహెబు కలేల్కర్ అన్నారు.

"నేడు ప్రచురణ రంగంగూడా ప్రభుత్వ మరియు ప్రయివేటు విభాగాల క్రింద విభజితమైపోయినది- ప్రభుత్వం నిర్వహించే నేషనల్ బుక్ ట్రస్టు తన ధ్యేయంలో విజయాన్ని సాధించిన పూర్తిప్రచురణ కార్యకలాపాలు మరియు సాహిత్యం ప్రభుత్వ కంట్రోలు క్రిందికి పోగలదు. ఇది ప్రమాదకరమైన విషయం" అని వర్ణించారు వీరు.

నాగ ప్రజా సదస్సు

మోకోక్‌చుంగ్‌లో ప్రారంభం

షిల్లాంగ్, అక్టో 23

నాగనమస్యకు శాశ్వత రాజకీయ పరిష్కారాన్ని సాధించే ప్రయత్నంతో నిన్న మోకోక్‌చుంగ్‌లో నాగప్రజల సదస్సు ప్రారంభింపబడినది.

భారత యూనియన్‌లో నాగ ప్రాంతం గూర్చి నిర్ధారు చేయబడిన ముసాయిదా నియమావళిపై ఈ సదస్సు విషయ నిర్ణయసభలో తీవ్రంగా చర్చలు జరిగాయి.

తూర్పు సరిహద్దుల్లో వివాదలన్నీ పరిష్కారం

ఇండియా- పాకిస్తాన్ చర్చలవిజయం: షేక్,స్వర్ణసింగ్‌ల హర్షప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 23

తూర్పు పాకిస్తాన్ సరిహద్దుకు సంబంధించిన అన్ని వివాదాలను ఉభయ దేశాలూ పరిష్కరించుకున్నాయని యీ ఉదయం విమానాశ్రయంలో పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ షేక్, భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ ప్రకటించారు.

సరిహద్దు చర్చలు ముగిసిన యీ ఉదయం పాకిస్తాన్ ప్రతినిధివర్గం లాహోర్‌కు పయనమై వెళ్ళింది లెఫ్టినెంటు జనరల్ షేక్ అక్కడి నుండి పాకిస్తాన్ సూత్ర రాజధాని రావల్పిండికి చేరుకొని ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌కు చర్చలను గూర్చిన నివేదిక సమర్పిస్తాడు.

సర్దార్ స్వర్ణసింగ్ విలేఖరులతో మాట్లాడుతూ సరిహద్దుల విషయంలో ఇప్పుడిక తూర్పు పాకిస్తాన్, ఇండియాలమధ్య మిగిలిపోయిన వివాదమేమీలేదన్నారు. సరిహద్దు దళాలన్నింటికీ [గౌండ్‌రూల్స్] [స్థల నిబంధనలు] నిర్దేశించబడ్డాయి. సరిహద్దులను పునఃచేసేందుకు సిద్ధాంతరీత్యా కూడా ఆమోదింపబడింది.

ఈ సరిహద్దు వివాదాల పరిష్కార చర్చల్లో ఏర్పడిన ఒప్పందంవంటిదే ఇతర ప్రాంతాల్లో కూడా విస్తరించగలదని పాక్ ప్రతినిధి షేక్ అశించాడు. ఈ పరిష్కార కృషి గౌరవ మంత్రి షేక్‌కు చెందాల్సినదేనని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు. పాక్ దేశీయాంగ వ్యవహారాల మంత్రి షేక్ కూడా స్వర్ణసింగ్ సహకారానికి ధన్యవాదాలర్పిస్తూ ప్రధానినెహ్రూ, హోంమంత్రి పంత్‌ల దూరదృష్టి విజ్ఞతల్ని ప్రశంసించాడు.

ఈవేళ సాయింత్రం యీచర్చలకు చెందిన సంయుక్త ప్రకటన ఒకేసారి ఢిల్లీ నుండి, కరాచీ నుండి వెల్వడింది. ఈ ప్రకటనకు నేటి ఉదయం 2గంటల వరకూ కూడా ఉభయ ప్రభుత్వాల అధికారులూ మెరుగులు దిద్దుతూనే ఉన్నారట

లెఫ్టినెంటు జనరల్ షేక్‌కు విమానాశ్రయంలో భారత సైనికశాఖ సిక్కుదళంవారు గౌరవవందనం సమర్పించారు.

లాహోర్‌లో దిగినతర్వాత విమానాశ్రయంలో జనరల్ షేక్ విలేఖరులకు జవాబిస్తూ యిప్పుడొక ఆనందకరమైన వాతావరణం తయారైందనీ ఇండియా, పశ్చిమ పాకిస్తాన్‌లమధ్య గల పరిహద్దు తగాదాల పరిష్కారం కూడా చేపట్టాలని ఉభయ ప్రభుత్వాలూ కోరుతున్నాయనీ త్వరలోనే యీచర్చలుకూడా ప్రారంభమవుతాయని ఆశిస్తున్నాననీ అన్నాడు-

స్థానికసంస్థలఆదాయ వృద్ధికి ప్రతిపాదనలు

బర్వాలా సూచనలకు కేంద్రసమితి ఆమోదం

హైదరాబాద్, అక్టో 23

ప్రస్తుతం ఇక్కడ సమావేశమవుతున్న స్థానిక స్వపరిపాలనా కేంద్రసమితి భవనాల ఇన్సూరెన్సు, శకటముల ఇన్సూరెన్సు ప్రజలు సాధారణంగా ఉపయోగించే వస్తువుల ఉత్పత్తిలాంటి స్కీముల స్థానికసంస్థలు ప్రారంభించాలన్న సలహాను ఆమోదించింది. స్థానిక స్వపరిపాలనాసంస్థల ఆదాయాన్ని పెంపొందించుటకై ఈ స్కీములు చేపట్టడానికి ఉద్దేశింపబడినది, వీనిని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని ఈ కేంద్రసమితి కోరినది.

బొంబాయిలోని స్థానిక స్వపరిపాలనా అఖిలభారత సంస్థ డైరెక్టరు జనరల్ సి-డి- బర్వాలా సమితికి అందచేసిన పత్రంలో ఈ స్కీముల ప్రతిపాదించారు.

ఈసమితి లోకల్ ఫయినాన్స్‌ఎంక్వయిరీ కమిటీ, పన్నుల విచారణ కమిషన్ సిఫారసుల త్వరితంగా అమలు పరచాలని కోరినది.

నిన్న ప్రారంభమయిన ఈ సమితి సమావేశాలు వాలుగు రోజుల పాటు జరుగుతవి. వీనికి కేంద్రఆరోగ్యస్థానిక స్వపరిపాలనా మంత్రి డి-పి- కర్మార్కర్ అధ్యక్షత వహిస్తున్నాడు.

స్థానికసంస్థల పర్యవేక్షణ అధికారులకు తగిన శిక్షణ ఇవ్వబడాలని యీ సమితి అభిప్రాయపడినది. ఇందుకుగాను ఒక కేంద్రసంస్థ ఏర్పరచబడాలని గూడా కోరినది. వీరికిశిక్షణశాలం ఆరునెలలనుండి తొమ్మిదినెలలు ఉండాలని దీని పాఠ్య ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాన్ని తెలుసుకొనే నిమిత్తం సర్క్యులేట్ చేయాలని గూడా సమితి సూచించినది.

భారత ప్రజాస్వామ్యీకరణ సంస్థ సూచించిన భవనాల ప్రమాణాల నియమాలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాలని స్థానిక పరిస్థితులకు అవసరమయిన మార్పులను వానిలో చేసుకోవచ్చునని కొద్ది నిర్మాణ వ్యయంతో కూడుకొన్న భవనాలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాలని ఈసమితి అభిప్రాయపడుతున్నది.

జిల్లాలు బ్లాకుల స్థాయికి అధికారం మార్పు

రాజ్యాంగాన్ని ఇందుకు అనుగుణంగా సవరించాలని శ్రీ ఎస్.కె. డే

హైదరాబాద్, అక్టోబర్ 23

మన ప్రజాస్వామ్యం వాస్తవమైనదిగా ఉండాలంటే రాజ్యాంగాన్ని సవరించి అధికారాన్ని జిల్లాలు మరియు అంతకు కుక్రింది స్థాయిలకు చెందింపచేయాలని లేనిచో మనది పరిమితమైన ప్రజా స్వామ్యమే కాగలదని కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్- కె. డే అన్నారు- స్థానిక స్వపరిపాలనా కేంద్ర సమితి ఐదవ సమావేశములందు ప్రసంగిస్తూ వీరు మన రాజ్యాంగాన్ని అనుసరించి కొన్ని అధికారాలు కేంద్రానికి కొన్ని రాష్ట్రాలకు మరికొన్ని సమష్టిగా నిర్వహింపబడేవిగా ఉన్నాయని అన్నారు- ఇదే విధంగా అధికారాన్ని జిల్లాలు మరియు బ్లాకుల స్థాయికి ఎందుకు మార్చరాదు అని ప్రశ్నించారు- ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇది అని అభివర్ణించారు-—

ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టం

రాష్ట్రాలు వెంటనే సేకరించి అందించాలని కేంద్ర హోంశాఖ ఆదేశం

న్యూఢిల్లీ, అక్టో 23

వరదలు, అంటువ్యాధులు, భూకంపాలు, తుఫానులు మున్నగు ప్రకృతి వైపరీత్యాల వలన ఎంతెంత నష్టము వాటిల్లుతున్నదీ వివరాలను సేకరించి పంపాల్సిందిగా రాష్ట్రాలను కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

వర్తమానార్థిక సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఈ వైపరీత్యాలవల్ల కలిగిన నష్టాల విషయములో కేంద్రం గ్రాంట్లుగాని ఋణాలుగాని మంజూరు చేయడానికి ఈ యేర్పాటు వలన వీలుంటుందని తెలుపబడింది. ప్రాథమికంగా సహాయకార్యక్రమాల్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాల్సి ఉంటుంది

1958-59 లెక్కల ప్రకారము ఇటువంటి వైపరీత్యాల క్రింద సహాయానికై కేంద్రం 2-73కోట్లు గ్రాంటుగా, 3.5 కోట్లు ఋణంగా మంజూరు చేసింది. ఇదికాక కేంద్రాహార మంత్రి ప్రజా క్షామ సహాయకానిధి నుండి 54 వేలు విడుదలచేశారు-

కమ్యూనిస్టేతర పక్షాలు నెగ్గి తీరుతాయి

కేరళ ఎన్నికలను గూర్చి శ్రీమతి కృపలాని దృఢనమ్మకం

త్రివేంద్రం, అక్టోబరు 23

కేరళలో తన పదిదినాల పర్యటన ముగించుకొని ఢిల్లీ వెళ్ళిపోతూ కాంగ్రెసు కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలాని రాష్ట్రంలోని కమ్యూనిస్టేతర పార్టీలన్నీ విభేదాల్ని తొలగించుకొని ఎన్నికల్లో ఐక్యంగా నిలబడగలవన్నదృఢనమ్మకాన్ని వ్యక్తపరిచారు.

ఈ కమ్యూనిస్టేతర పార్టీలు ఐక్యఫ్రంట్‌లో విప్లవవాద సోషలిస్టుపార్టీ కూడా చేరగలదని ఆమె నమ్మకం వెలిబుచ్చారు- ఉర్వమశాలంలో కలిసి ఉన్న ఆర్- ఎస్- పి- ఎన్నికల్లో కూడ కలిసి ఉంటుందనటూ త్వరలో సంప్రదింపులు పూర్తవుతాయన్నారు-

కమ్యూనిస్టేతర పార్టీలు ఎన్నికల్లో తప్పక గెలుస్తాయన్న విశ్వాసాన్ని శ్రీమతి కృపలానీ తెలియజేశారు-

కాంగ్రెసు ఎన్నిసీట్లు గెలువగలదన్న ప్రశ్నకామె తమ ప్రత్యేకం కాంగ్రెసు దృష్టితో ఆలోచించడం లేదనీ ప్రజాస్వామ్య పక్షాలన్నింటినీ కలిపి ఆలోచిస్తున్నానని అన్నారు-

—...

మున్సిపల్ కార్మికుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టో 23

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకార యూనియన్ వారు దీపావళి పండుగ సందర్భంగా తమకు జీతాలను అడ్వాన్సుగా 26, 27 తేదీల్లో ఇవ్వండి అని మేయర్‌కు, స్థానికసంస్థలకు విజ్ఞప్తి చేశారు.

సివిల్ సర్జన్
ఉస్మానియా ఆసుపత్రి

డాక్టర్ జి. పి రామయ్య ఎం.బి.బి.ఎస్. ఆర్-పి ఎస్. (లండన్) గారిట్లు తెలుపుచున్నారు: డాక్టర్ లుఖ్మాన్‌గారి క్రొత్తషోరూం "జనతా ఆప్టిషియన్"

నిజాం పాహిరోడ్డు వగలది మాటుట తట్టించివది. మావద్దుల వాకర్షించు సుఖదాయకమగు ఆధునిక వెంగల పనిముట్లతో ఉపయోగిస్తున్నది. కంటి పరీక్షలో అతికేశక అనుభవజ్ఞులు వాస్పేపాకునికి కంటిఅద్దములకొరకు జారి పడ్డకపోయి కొంత నేపు గడిచెనని, తనవద్దకువచ్చిన కంటి రోగులకు తగు సానుభూతితో పరీక్షించి ఉపయోగకరంగా పనిచేయుట వీరి అలవాటు. దీనివల్లనే వీరి ఖ్యాతి ఇనుమడించినది. వృద్ధికి కావలసిన ప్రతివ్యక్తి వీరివద్ద గుణపాఠము నేర్చుకొనవచ్చును.

సం॥ డా॥ జి. పి. రామయ్య, (సివిల్ సర్జన్ ఉస్మానియాఆసుపత్రి) తేది॥ 9-10-59

గొప్ప వేలం

కిరాయతో స్వాధీనములోవున్నది (శివ అడిషనల్ జడ్జి, సి. పి. సి. సికింద్రాబాద్ వారు, యజమానికి అనుమతి నిచ్చియున్నారు-)

బేగంపేటలో కాస్ లాల్ బంగ్లా వద్ద వివిధ ప్రాంతములలో గల అనేక ప్లాట్లతో అధునాతన డిజైనులలోని 8 బంగ్లాలు నెం 1-11-176/ 1-11-182- 89. లప్ ప్లాండుకు, స్కూళ్ళకు, విమానాశ్రయమునకు, మార్కెట్, మున్నగు వాటికి సమీపమున అన్ని వసతులతోయున్న వాటిని (పూర్వపు రేటు ప్రకారము నెలకు రు. 45/- యిప్పుడు యిచ్చేయెడల రు 100/- వరకు లభించును) 25-10-59 ఆదివారం ఉ॥ 10-00 గంటలకు వేలం వేయబడును. కరపత్రములు పంపిచెట్టబడుచున్నవి.

యునైటెడ్ ఆక్షనీర్స్,
ముషీరాబాద్.
(KPC)

వేలం

నోబుల్ టాకీస్‌నుండి సెకండ్ లాన్సరుకువోయే సిమెంటు రోడ్‌పై 8 బంగ్లాలు నెం [illegible] అన్ని సౌకర్యములతో పూర్వము కిరాయ రాలు, రైవుల్, రేస్టెమ, తా. 1/8 25 అక్టోబర్ 1959 ఆదివారం ఉదయం 9-00 గంటలకు వేలం వేయబడును.

హాబీబ్ అండ్ కం.
పబ్లిక్ ప్రాపర్టీ ఆక్షనర్స్,
హాబీబ్‌నగర్,
బాంబ్లీ మార్కెట్‌రోడ్.

వికారి సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి
సూ 1-4 పూర్వము సా 5-58
ఉ తే 6 32 [illegible]
గు వ 2 35 మొ॥ 4.18 [illegible]
(ఫలితాలు కము॥ 2-8-1881)
1959 అక్టోబర్ 24 శనివారము

ఆత్మవికాసం

"కవుల పని కేవలము గీతములను వ్రాసియిచ్చుటయే. కాని గాయకుడు తనకు ఇష్టము వచ్చిన రాగములో వాటిని పాడవచ్చును. కనుక కవుల గుణము ఒక విధముగానుండ, గాయకుల గుణము మరియొక విధముగానుండును. వీరిద్దరి ప్రవృత్తులకు సంబంధమే లేదు. ఈ ప్రకారముగా మన దేశములో తమ తమ బుద్ధిని వికసింపజేసికొనుటకు ప్రతివారికిని స్వేచ్ఛయున్నది. కనుకనే దీనితోపాటు ఆత్మవికాసమేర్పడుటకుగూడ ఇచట అవకాశము లభించుచున్నది."

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 24 శనివారము

స్థానిక స్వపరిపాలనా సమస్యలు

హైదరాబాదు నగరములో స్థానిక స్వపరిపాలనా వ్యవహారాల కేంద్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమైనవి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు యీ సమావేశమును ప్రారంభించారు; స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రిగారు అతిథులకు స్వాగతమిచ్చినారు; కేంద్ర ఆరోగ్య మంత్రిగారు యీ సమావేశాలకు అధ్వర్యవము వహించారు. ఈ ముగ్గురు స్థానిక స్వపరిపాలనా సమస్యలనుగూర్చి తమ ఉపన్యాసాలలో ప్రస్తావించియున్నారు.

ఈ నెల రెండవ వారమున ఆంధ్రప్రదేశ్‌లోని మొదటి పంచాయతీయైన షాద్‌నగర్ పంచాయతీని భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూగారు ప్రారంభించియున్నారు. సంక్షేమరాజ్య నిర్మాణానికి స్థానిక స్వపరిపాలనా సంస్థలు చేయవలసిన కృషినిగూర్చి భారత ప్రధాన మంత్రిగారు ఆ సందర్భమున చక్కగా వివరించియున్నారు. ఈ సమస్యలను గూర్చి పరిశీలించి తగు సూచనలు చేయుటకు కొంతకాలము బల్వంతరాయ్ మెహతాగారి అధ్యక్షతన ఒక సంఘము నియమింపబడియుండెను. ఆ సంఘము అధికార వికేంద్రీకరణ ప్రతిపదికమీద కొన్ని సూచనలు గావించినది. ఆ సూచనలకు అనుగుణముగా వివిధ రాష్ట్రాలలో శాసనాలు గావించబడుచున్నవి. రాజస్థాన్‌లో స్థానిక స్వపరిపాలనా సంస్థలు నెలకొల్పబడిచక్కగా పనిచేయుచున్నవి. రాజస్థాన్ యీ విషయములో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకమైయున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గూడ పంచాయతీ కమిటీలు యేర్పడినవి. నవంబర్ మాసాంతము వరకు జిల్లాకు పంచాయతీ సమితులు మరియు జిల్లా పరిషత్తులు యేర్పాటు కాగలవు. దానితో మన రాష్ట్రమున గూడ బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన సూచనలకు అనుగుణముగా అధికార వికేంద్రీకరణ జరిగి, ఒక నూతన యుగము ప్రారంభము కాగలదు.

ఈ కౌన్సిల్ సమావేశములో జరిగిన ఉపన్యాసాలయందు స్థానిక స్వపరిపాలనా సంఘాలు పరిష్కరించవలసిన సమస్యలనుగూర్చి ప్రస్తావించుట జరిగినది. గ్రామ పరిశుభ్రత, నీటి సౌకర్యము, డ్రెయినేజి సౌకర్యము, ధాన్యాల పంపకము, విద్యార్థి వసతిగృహాలు, నాటక మందిరాలు మొదలైన సంస్థల నిర్వహణపట్ల యీస్థానిక స్వపరిపాలనా సంఘాలు శ్రద్ధ వహించవలసి యుండును. అనేక గ్రామాలలో యీనాటికిని మంచినీటి సౌకర్యము బాగుగా లేని నిదర్శనాలు చూపించవచ్చును. మురికి కాలువలతో అపరిశుభ్రముగా నుండి అనేక రోగాలను ఆహ్వానించు గ్రామాలు మనకు కనుపించుచున్నవి; ముఖ్యమయిన పట్టణాలలోనే మురికి పేటలు పుష్కలముగా కనుపించుచున్నవి. అందుచేత స్థానికమైన యీ సమస్యలను పరిష్కరించుట కొరకు యీ సంఘాలు పనిచేయవలసియుండును. ఇందుకొరకు అవసరమైన ఆర్థిక స్తోమత సంపాదించుకొనవలసిన అవసరముకూడ కలదు. కేంద్ర మంత్రిగారు యీ ఆర్థిక స్తోమతను నివారించుకొన్నట్టుకు కృషి స్థానికముగా జరుగవలెనని చెప్పియున్నారు. ఇందుకు కావలసిన సాధనాలను యీ కౌన్సిల్ సమావేశాలలో సూచించుట జరుగగలదని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగములో తెలిపినట్లు, స్థానిక స్వపరిపాలనా సంఘాల సక్రమ నిర్వహణ కొరకు అధికారులు మరియు అనధికారుల మధ్య సంపూర్ణ సహకారము సిద్ధించవలసియుండును. లేకపోయినచో పని చక్కగా జరుగుట సాధ్యము కాజాలదు. స్థానిక స్వపరిపాలనా సంఘాలలో ప్రత్యేకముగా జాగ్రత్త వహించవలసిన విషయాలు కొన్ని కలవు. వానిలో ముఖ్యరాజకీయాలను దూరముగానుంచవలసిన ఆవశ్యకత మిక్కిలిముఖ్యమైనది. ఈముఠాలవలన అవినీతి పెరుగగల ప్రమాదము కలదు. అంతేకాక, ఈ ముఠాలు స్థానిక స్వపరిపాలనా సంఘాల కార్యక్రమాలను, స్తంభింపజేసిన నిదర్శనాలుకూడ కొన్ని గోచరించుచున్నవి. అందుచేత యీ సంఘాలు స్థానిక ప్రజల అభ్యుదయానికి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యము యిచ్చి, వ్యక్తిగత స్పర్థలను విస్మరించి, చిత్తశుద్ధితో పనిచేయవలసియుండును. ఈ పని జరిగినప్పుడే స్థానిక స్వపరిపాలనా సంఘాలు సంక్షేమ రాజ్యానికి ముఖ్య ప్రాతిపదికలు కాగలవు.

శ్రీ కృష్ణదేవరాయాంధ్రి భాషా నిలయంలో 26వ తేదీ సోమవారం 6-30కు డాక్టర్ రావాడ సత్యనారాయణ రేడియో ఆంధ్ర ఏమిటి? అను విషయంపై ప్రసంగిస్తారు.

ఏడాదిలో 6 నెలలు మశూచి, మరో ఆరునెలలు కలర్రా

ఈ అంటువ్యాధుల నిర్మూలనకు కేంద్ర ప్రవీణుల సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని వీలైనంత త్వరలో ప్రారంభించాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ నిడుడు నియమించిన మశూచి, కలరా వ్యాధుల కేంద్ర ప్రవీణుల సంఘం సిఫార్సు చేసింది. వీలైనంత వరకూ, జనావాసంతకూ టీకాలు వేయడమే యీ కార్యక్రమం లక్ష్యం కావాలని యీ సంఘం సూచించింది. మూడు సంవత్సరాలలో యీ కార్యక్రమం పూర్తిఅవ్వాలి, కేంద్ర అంటువ్యాధుల నివారణ చట్టాన్ని ప్రవేశపెట్టాలి.

ఈ కార్యక్రమాన్ని అమలు జరపడంలో తోడ్పడేందుకు జిల్లా అంటువ్యాధి నివారణ సంఘాల నేర్పాటు చేయాలనీ, ఈ వ్యాధినిగురించి పరిశీలన జరిపేందుకు ప్రతి రాష్ట్రంలోనూ అంటువ్యాధి శాస్త్ర శాఖల నేర్పాటు చేయాలనీ యీ సంఘం సిఫార్సు చేసింది. ఈ కార్యక్రమానికి మందిబలమూ, ఆర్థిక యిరవులూ యెంతగా అవసరమవుతాయో అంచనా వేసేందుకు ప్రతి రాష్ట్రమూ 60 వేలకు తక్కువ కాకుండా జనాభా వున్న ప్రాంతంలో సమూనా పథకాన్ని అమలు జరపాలని సూచించింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖలోనూ, జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ తగిన పాలక యంత్రాంగాన్ని యేర్పాటు చేయాలి. కేంద్ర వ్యవస్థకు కేంద్ర మశూచి, కలరా నివారణ సంస్థ అని పేరుపెట్టాలి.

మశూచి నిర్మూలనోద్యమానికి రూ-7.5 కోట్ల మొత్తం కేటాయించాలని యీ సంఘం సిఫార్సుచేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రణాళికారచన నిర్వహణ అనే రెండు దశలుగా విభజించి మూడు సంవత్సరాలలోపూర్తి అయ్యేటట్లు చూడాలని యీ సంఘం అభిప్రాయం.

జనన, మరణాల నమోదును గురించి ప్రస్తావిస్తూ, గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆ ప్రాంతానికి రిజిస్ట్రారుగా నియమించాలని యీ సంఘం సిఫార్సుచేసింది. ఈ సంఘం ఆయన విధులమీదా నిర్దేశించింది.

గ్రామాలలో పయితం, ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్చేటప్పుడు వారు పుట్టిన తేదీ తెలియజేసే సర్టిఫికేటును దళుపవరచాలని, అలా చేయడంవల్ల జనవారను నమోదు చేయడం నిర్వర్తించినట్లు అవుతుందనీ యీ సంఘం సూచించింది. అలా చేయని పక్షంలో వారిపై చేరమారో పించే అధికారం యివ్వుదున్నట్లు తహసీల్దారు చేతిలోగాక జిల్లా ఆరోగ్య శాఖాధికారుల చేతిలో వుండాలి. కేంద్ర అంటువ్యాధుల చట్టం నిబంధనల అమలు బాధ్యతను ప్రతి రాష్ట్రములోనూ ఒక అధికారికి అప్పగించాలి.

బిడ్డ వయస్సు 4-6 నెలలు వుండగానే ప్రాథమిక టీకాలువేసే పద్ధతిని కొనసాగించాలనీ, అవసరమైతే, అంతకుముందుగా కూడా టీకాలు చేయవచ్చునని, యీ సంఘం అభిప్రాయం.

టీకా ప్రభావం కాలక్రమేణా హరించి పోతుంది కాబట్టి, తిరిగి అప్పుడప్పుడు టీకాలు వేయించడం అవసరం- అయితేళ్ళుదాగానే మొదటి సారిగా తిరిగి టీకాలువేయించి, పదిహేనేళ్ళు వచ్చేవరకూ, అయితేళ్ళ కొకసారి క్రొవ్వున తిరిగి టీకాలు వేయిస్తూ వుండాలి. ఈ కార్యక్రమ ఫలితాలు సమీక్షించిన తరువాత, 15 ఏళ్లపైబడ్డవారికి తిరిగి టీకాలువేసే విషయాన్ని పరిశీలించాలి.

ఈ కార్యక్రమానికి అవసరమయ్యే పాంతేశిక సిబ్బందిని గురించి ప్రస్తావిస్తూ, నిర్దేశించిన కాలంలోగా దాదాపు 20 వేల చేళ్ళచేటర్లను ఉద్యోగంలో చేర్చుకోవాలని యీ సంఘం చెప్పింది. వారికి జిల్లా ముఖ్య పట్టణంలో శిక్షణ యివ్వాలి. వారు పదవతరగతివరకూ చదివితేదాలు వారికి శిక్షణకాలం ఒక నెల.

ఈ సంఘం సాగించిన పరిశీలనల ఫలితంగా, యీ వ్యాధి అప్పుడప్పుడు వ్యాప్తిలో వుంటుందనీ, పంటకాలంలో మొదటి ఆరునెలలలోనూ అంటువ్యాధి తీవ్రత వుంటుందనీ, ప్రతి ఐదారు సంవత్సరాల కొకసారి యీ వ్యాధి ఉధృతంగా వస్తూందనీ తేలింది.

కలరా నివారణ కార్యక్రమం

కలరా నిర్మూలన కార్యక్రమాన్ని మొదట్లో పశ్చిమ బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో అమలు జరపాలని యీ సంఘం సూచించింది- పశ్చిమ బెంగాలులో కలకత్తా నగరానికి 40 మైళ్ళ ఉత్తరంనుంచి 10 మైళ్ళ దక్షిణం వరకూ దాదాపు 500 చ. మైళ్ళ విస్తీర్ణంలో యీ కార్యక్రమాన్ని అమలు జరపాలని యీ సంఘం సిఫార్సుచేసింది. ఒరిస్సా రాష్ట్రంలో యీ కార్యక్రమాన్ని పూరీ, కటక్ చుట్టుప్రక్కల ప్రాంతంలో అమలు జరపాలి.

వర్షిత రాష్ట్రంలోనూ గ్రామప్రాంతాల్లో సంచార ఆస్పత్రుల నేర్పాటు చేయాలని యీ సంఘం సూచించింది. నగర ప్రాంతాల అవసరాలను తీర్చడానికిగాను జిల్లా శాఖా శాఖ ఆస్పత్రులలో ప్రత్యేక వార్డు లేర్పాటు చేయాలి- పబ్లిక్, ప్రైవేటు రంగాల్లో పనిచేసే కార్మికులందరికీ ప్రతి ఆరు నెలల కొకసారి చొప్పున యిలా సూదిమందు యిస్తూ వుండాలి.

దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ 1948 నుంచి 1958 వరకూ కలరా వ్యాధివల్లసంభవించిన మరణాల సంఖ్య యించుమించు సమానంగానే అంటే దాదాపు 40 శాతం వుందని యీ సంఘం తెలిపింది.

పశ్చిమ బెంగాలు, బీహారు, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, బొంబాయి, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో యీ వ్యాధి చెప్పుకోదగినంత ఉధృతంగా వస్తోంది. ప్రస్తుతం పంజాబు, కేరళ, అస్సాం రాష్ట్రాలలో యీ వ్యాధి రాకడ తక్కువగానే వుంది. రాజస్థాన్, జమ్ము, కాశ్మీరు రాష్ట్రాలలో యిది అసలు వ్యాధిరోగ్య సమస్య కానే కాదు- కాలా రాష్ట్రాలలో యీ వ్యాధి సంవత్సరం ఉత్తరార్థంలోనే ఉధృతంగా వస్తుంది-మశూచి మొదట ఆరు మాసాల్లో ఉధృతంగావస్తుంది-

ఈ దశాబ్దంలో, కొన్ని రాష్ట్రాల్లో రెండు పార్శ్వ అంటే 1952-53 లోనూ, ఆ తర్వాత 1957-58 లో యీవ్యాధి ఉధృతంగా వచ్చింది. స్థూలంగా పరిశీలిస్తే దాదాపు ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి యీ వ్యాధి, ఉధృతంగా వస్తోందని యీ సంఘం అభిప్రాయం- ప్రజారోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోవడం ఫలితంగా యీ వ్యాధి తీవ్రత దేశములో కొన్ని ప్రాంతాల్లో గత దశాబ్దాల నాటి పరిస్థితికన్నా తగ్గుతూ వస్తోంది-

ఈ రెండు వ్యాధుల నిర్మూలనకు పరోక్షముఖ కృషి సాగించడంలో రాష్ట్ర ప్రవీణులసంఘాలతో కలసి పనిచేసేందుకు కేంద్ర ప్రవీణుల సంఘాన్ని నియమించ వలసిందిగని యీ సంఘం మంత్రిత్వశాఖ భారత వైద్య పరిశోధనా సంస్థను కోరింది. భారత వైద్య పరిశోధనా సంస్థ డైరెక్టరు, డాక్టర్ సి- జి- పండిట్ అధ్యక్షుడైన యీ కేంద్ర ప్రవీణుల సంఘం నిన్నటి యీ సంవత్సరం ఫిబ్రవరినెలలో రాష్ట్రాల ప్రవీణుల సంఘాల ప్రతినిధులను కలుసుకున్నారు- ఈ సంఘం పరిస్థితి సంతమా సాకల్యంగా సమీక్షించి, మశూచి, కలరా వ్యాధుల అదుపు నిర్మూలనకు పై సిఫార్సులు చేసింది.

కొలంబో ప్రణాళిక సలహాసంఘ సమావేశం

బోర్డు కార్యక్రమాలు శ్రీ గోపాలరెడ్డి ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 23

కొలంబో ప్రణాళిక సలహాసంఘం వార్షిక సమావేశం ఇండోనేషియాలో జోగ్జకార్తాలో నవంబర్ 11 నుంచి నాలుగు రోజులపాటు మంత్రివర్గస్థాయిలో జరుగనున్నది. దీనిలో భారత దేశం తరపున కేంద్ర ప్రభుత్వంలో రెవిన్యూ, పౌరసరఫరాల మంత్రి డా॥ లెళువాడ గోపాలరెడ్డి పాల్గొంటున్నారు. డా॥ గోపాలరెడ్డి నాయకత్వాన చర్చలలో పాల్గొనబోవు భారతీయ ప్రతినిధి వర్గంలో ఆర్థిక మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. సి- దేవ్‌గుప్త, డిప్యూటీ ఆర్థిక సలహాదారు ఎస్- ఎస్- మరాతే, డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎస్- వై- రాన్‌డే సభ్యులు. కొలంబో ప్రణాళిక దేశాల అధికార ప్రతినిధులమధ్య చర్చలు అక్టోబర్ 26వ తేదీనుండి నవంబర్ 6వ తేదీవరకు జోగ్జకార్తాలో జరుగగలవు-

ఈ సమావేశంలో పాల్గొనే నిమిత్తం డాక్టర్ లెళువాడ గోపాలరెడ్డి గారు న్యూఢిల్లీనుంచి విమానంలో అక్టోబర్ 31వ తేదీని బయలుదేరుతున్నారు. సి- ఎస్- ఝా, ఇతర అధికార ప్రతినిధులు అక్టోబర్ 24వ తేదీ శనివారంనాడు బయలుదేరుతున్నారు.

సారస్వత వికాసం సంకుచిత రాజకీయ ప్రలోభాల కతీతం

శ్రీ అడపా రామకృష్ణరావు ప్రసంగం

హైదరాబాదు, అక్టో 23

"ప దేశంలోగాని ఏయుగంలోగాని సారస్వత వికాసం సంకుచిత రాజకీయ ప్రలోభాలకు అతీతంగానే ఉంది ప్రతిదేశ సారస్వతమూ వివిధ జాతులమధ్య శాంతి సౌభాగ్యాలనే తోడ్పడింది"అని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంగ్లభాషావిభాగపక్షకుడు శ్రీ అడపా రామకృష్ణరావు అన్నారు-

కాళాశ్రీపార్టర్ వెంకటామారెడ్డి మహిళా కళాశాల తెలుగు సారస్వత సమితికి ప్రారంభోత్సవం కావిస్తూ ఆయన ఆర్మన్, భారతీయ, ఆంగ్లేయ సారస్వతాలమంచి తన అభిప్రాయాన్ని బయటపరుస్తూ ఉదాహరించారు.

ఈ పక్షపుఉస్మానియా తెలుగు కాళాధ్యక్షుడు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు. ఆయన ఎటువంటి పాహిత్య సృష్టి యీవాడవవరమో, విజ్ఞానాన్ని పాహిత్య పరిజ్ఞానాన్ని ఎలాపొందాలో వివరించారు-

సారస్వత సమితి అధ్యక్షురాలు కుమారి అనూరాధ స్వాగతమివ్వగా, కార్యదర్శిని కుమారి ఉషాకుమారి ధన్యవాదాలర్పించింది-

ధరపెంచక పోతే చెరకుసప్లయి ఆపివేత

నిజాం చక్కెర ఫ్యాక్టరీ అధికారుల విధానాన్ని నిరసిస్తూ ఉత్పత్తిదారుల సంఘ తీర్మానం

హైదరాబాద్, అక్టో 23

నిజాం చక్కెర ఫ్యాక్టరీకి చెరకు సప్లయి ఆపివేయాలని చెరకు ఉత్పత్తిదారుల సంఘము వారి కసమావేశం నావిపేటలో గత ఆదివారంనాడు శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతనజరిగినప్పుడు తీర్మానించ బడింది.

చెరకు ఉత్పత్తిదారులు కాము సప్లయి చేసే చెరకు ధర పెంచాలని ఎన్నాళ్లుగానో కోరుతున్నప్పటికీ ఫ్యాక్టరీ అధికారులు దృష్టి పట్టనందుకు నిరసన తెలిపారు. ఇప్పటికీ కూడా ఫ్యాక్టరీ అధికారుల విధానం మారకపోతే చెరకు సప్లయిని నిలిపివేసే ఉద్యమం ప్రారంభించాలని అనుకున్నారు.

ఫ్యాక్టరీ అధికారుల విధానమువల్ల విసిపోయిన ఉత్పత్తిదారులకు చెరకు అధికోత్పత్తికి ఉత్సాహం తగ్గిపోయిందనీ అందువల్ల గతమూడేళ్ళుగాచెరకు ఉత్పత్తి తక్కువయిందనీ తీర్మానంలో తెలుపబడింది. 1955-56 లో పంచదారఉత్పత్తి 650000 టన్నులుండగా 56-57 లో 550000 టన్నులైందనీ, 57-58 లో అదే 4 లక్షల టన్నులకు తగ్గిందనీ పేర్కొనబడింది.

ఈ ఏడాదికి చెరకు ఉత్పత్తిదారుల సంఘఅధ్యక్షుడుగా శ్రీ లోండేరావు కులకర్ణి, ఉపాధ్యక్షుడుగా పయ్యర్ లైకులాబుద్దీన్ ఇషాకి, కార్యదర్శిగా అమినుద్దీన్ రహమాన్ ఎన్నుకోబడ్డారు.

క్యూబా ప్రధానిపై హత్యాప్రయత్నం

విమానాలనుండి వ్యతిరేక ప్రకటనలు, కార్లనుండి బాంబులు ప్రయోగాలు కూడా

హవానా, అక్టో 23

క్యూబా ప్రధాన మంత్రి డా॥ ఫిడెల్ కాస్ట్రోను హత్యచేయడానికి నిన్న కుట్రజరిగిందనీ కాని అతడు యీ ప్రయత్నంలో గాయపడలేదనీ క్యూబా రేడియో స్టేషన్‌లు రాత్రి వార్తను ప్రసారం చేశాయి-

నిన్న మధ్యాహ్నం ఒక వీధిలో బహిరంగసభముందు డా॥ ఫిడెల్ కాస్ట్రో ఉపన్యసిస్తుండగా అందరూ చూస్తూ ఉండగానే ఒక ప్రాణివ్యక్తి వచ్చి కత్తితో పొడవబోయాడట- అతనిని ప్రజలు చుట్టుముట్టి హింసించబోగా అరెస్టుచేసి దగ్గరి పోలీసుస్టేషనుకు తీసుకు వెళ్ళారు-

అంతేకాక నిన్న హవానామీదనాల్గు విమానాలెక్కడివో ఎగిరి కాస్ట్రో వ్యతిరేక ప్రకటనలు జారవిడిచాయి; పైగా కొందరెవరో అతివేగంగా పోయే కార్లలోంచి చేతి బాంబులు విసిరారు- దీనివల్ల ఇద్దరు చనిపోయారు. 35 మందికి పైగా గాయపడ్డారు.

ఎగురుతున్న విమానాలమీద తుపాకి కాల్పులు ప్రతిత్యదళాలుకలిపికందునకూడ కొందరుగాయపడ్డారట

మురార్జీ స్వదేశాగమనం:

ఇండియాపైవిదేశాల్లో సానుభూతిసాహార్దం

తాను విజాటనకు పోలేదు కనుక వీటికి డబ్బుకన్నవిలువ ఇస్తున్నానని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23

భారతార్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి బ్రిటన్, అమెరికా జపాన్‌లలో తన ఆరువారాల పర్యటన ముగించుకొని గత రాత్రిన్యూఢిల్లీ చేరుకున్నారు విలేఖరులతో ప్రసంగిస్తూఆయనమన సమస్యలపట్ల విదేశాల్లో అవగాహన సానుభూతి ఎక్కువ కనిపించిందనీ దీనికి తాను డబ్బుకన్న అధికమైన విలువ ఇస్తున్నాననీ ఇంకా తృతీయ ప్రణాళిక స్వరూపం తేలనందున అందుకవసరమయ్యే విదేశీ ద్రవ్యాన్నిగూర్చి తానే దేశంలోనూ చర్చించలేదనీ అన్నారు-

తాను సాధారణంగా అన్నిదేశాల నాయకులతోనూ పై సమస్యలు మాట్లాడాననీ ఇండియాకు సాయం లభించే వాతావరణం సంతృప్తికరంగానే తోచిందనీ శ్రీ మురార్జీ తన పర్యటనా ఫలితాన్ని వెల్లడించారు-

ఈ మధ్య అమెరికా ఒక ప్రకటన చేస్తూ అభివృద్ధి ఋణనిధినుండి ఇకపై ఏ దేశానికి సహాయం లభించినా అదనంగా అమెరికా ఉత్పత్తులనే కొనాలన్న షరతు విధించింది. దీని విషయమై శ్రీ మురార్జీని ప్రశ్నించగా ఆయన ప్రశ్నోత్తరాల్లోకి దిగడానికి నిరాకరించారు. దీనివల్ల కొంతవరకూ వ్యతిరేక ఫలితం ఉండవచ్చునని ఆయన అన్నారు-

విమానాశ్రయంవద్ద శ్రీ మురార్జీ దేశాయికి కేంద్రప్రభుత్వ అధికారులు, స్నేహితులు, బ్రిటిష్ హైకమీషనర్, జపాన్, అమెరికాల రాయబారులు, మంత్రులు గోపాలరెడ్డి, మనూభాయ్ షా, హజ్రనవిస్, లలితాంబగన్, తారకేశ్వరీ సిన్హా, శ్రీ మన్నారాయణ, శ్రీ ధేబర్‌లు స్వాగతమిచ్చారు-

కలకత్తాలో గోష్ఠి

శ్రీ మురార్జీ దేశాయి టోకియోనుండి నిన్న పగలు కలకత్తా చేరుకున్నారు. దండం విమానాశ్రయంలో ఒక విలేఖరి ప్రశ్నకు జవాబిస్తూ ఆయన తానే దో ప్రయత్నాలమీద విదేశ పర్యటనకు వెళ్ళనట్లుప్రచురించబడిందిగాని నిజానికెట్టి ప్రయత్నాల మీదగాని వెళ్ళలేదన్నారు. తాము స్వేచ్ఛ ఆర్థిక మంత్రుల సమావేశానికి (లండన్), ప్రపంచ బ్యాంకు సమావేశానికి (వాషింగ్టన్)కాను వెళ్ళవన్నారు-

తృతీయ ప్రణాళికకు 800 కోట్ల విదేశీ ద్రవ్యం లభిస్తుందట నిజమేనా అన్న ప్రశ్నకు తాను విజాటనానికి వెళ్ళలేదనీ విదేశాల్లో ఇండియాపట్ల అవగాహన, సహృద్భావాలు కానాశించానని శ్రీ మురార్జీ అన్నారు-

ఫ్రాన్స్‌లో తాను జనరల్ డిగాల్‌ను కలిశాననీ అస్వదేశభక్తియా సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు ప్రకటించవచ్చాయనీ వాటికి కొద్ది మార్పులుచేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉండవచ్చునని ఫ్రాన్స్‌లో అభ్యున్నతికితోడ్పడే వ్యక్తిత్వంగల వాడు జనరల్ డిగాల్ అని శ్రీ మురార్జీ అన్నారు-

బ్రిటిష్ జనరల్ ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ గెలుస్తుందను కొన్నానుగాని ఇంత మెజార్టీ ఉంటుందనుకోలేదనీ, అయినా దేశాన్ని సౌభాగ్యవంతం చేస్తున్నప్పుడు కన్సర్వేటివ్ పార్టీ గెలవడానికి అభ్యంతరమేమిటనీ మరో ప్రశ్నకు ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డా॥ బి. సి- రాయ్ ఆయనను కలిసి పరదేశ పరిస్థితి గురించి మాట్లాడారు-

.....

హత్యానేరంలో పంచాయితీ అధ్యక్షుని విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 22

కూనీ నేరములో విచారించబడిన సూర్యాపేట తాలూకా కాళ్లపింగారం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ గోండి మాడిక్యరావును తదితరులను విడుదలచేస్తూ నల్లగొండ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. కె. కొరాట్కర్ తీర్పునిచ్చారు.

ఒక భూమి వివాదంలో గతసంవత్సరం అక్టోబర్ 9 న కాళ్ళపింగారానికి చెందిన పర్వతం రామనరసింహారెడ్డి హత్యచేయబడినాడు. రామనరసింహారెడ్డి, అతని సోదరుడు గ్రామములో వలుకుబడి కలవారు- వారి వలన తన వలుకుబడి తగ్గుతుందని భావించి శ్రీమాడిక్యరావు అతనిని హత్యచేయించడానికి కుట్రపన్నాడని ప్రాసిక్యూషన్ కథనం.

కాంగ్రెసులో ముఠావాదాలు

శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

పాట్నా, అక్టో 22

కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు సంస్థలో గల అభిప్రాయ భేదాలను అవకాశవాద వర్గాలను విస్తరించి వీటివల్ల సంస్థ బలహీనపడడమే కాక ప్రజలకూ దేశానికీ నష్టం వాటిల్లగలదని హెచ

రైల్వేసిబ్బందిచే భారత సహకార వారోత్సవం

రైల్వే బోర్డు ఉత్తరువు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

1959 నవంబరు 7 తో ప్రారంభమయ్యే అఖిల భారత సహకార వారోత్సవాలలో రైల్వేజ పాల్గొనాలని రైల్వేబోర్డు ఉత్తరువు జారీ చేసింది.

రైల్వే సిబ్బందిలో సహకారోద్యమాన్ని ప్రచారంచేసి, దానివల్ల కలిగే లాభాలను వారికి తెలియజెప్పడమే యీ వారోత్సవాలను జరపడంలో ప్రధానోద్దేశం.

సిబ్బంది సంక్షేమం కోసం సహకార సంఘాలను స్థాపించుకున్న సంస్థలలో భారత రైల్వేలది అగ్రశ్రేణి, మొట్టమొదటి సహకార పరపతి సంఘం 1907 లో మద్రాసులో ఏర్పడింది. ప్రస్తుతం రైల్వేలలో అలాంటి 30 సంఘాలున్నాయి. వాటి సభ్యత్వం 5 లక్షలు, అంటే రైల్వేలలో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిలో సగం మంది వీటిలో సభ్యులన్నమాట.

రైల్వేలలో వాడకందార్ల తొలి సహకార సంఘం 1918లో కాంచాపాలాలో యేర్పడింది. ప్రస్తుతం మొత్తం 121 వాడకందార్ల సహకార సంఘాలు అన్ని రైల్వే మండలాలలోనూ వున్నాయి. వాటి మొత్తం సభ్యత్వం 60 వేలు. అంటే భారతదేశంలో రైల్వే సిబ్బందిలో ప్రతి 20 మందిలోనూ వాడకందార్ల సహకార సంఘాల సభ్యుడొకడున్నాడన్నమాట.

నేటిరాత్రి నేటిరాత్రి

సుధాకర్ ఫిలిమ్స్ వారి

వచ్చిన కోడలు నచ్చింది

(తెలుగు)



తా: ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్., సూర్యకాంతం, రాజశ్రీ, జమున, రేలంగి, కన్నాంబ, బాల కిటా మరియు వర్మ.

దర్శకత్వం: యోగానంద్. పాటలు, సంభాషణలు: ఆత్రేయ. సంగీతం: సుసర్ల.

సాగర్ హైదరాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మోహన్ టాకీస్ - నిజామాబాద్: పూర్ణాథియేటర్స్ - వైజాగ్: తదుపరి మార్పు: మార్కాపురం-వరంగల్.

[Trupix] — ఛమ్రియా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రేక్షకులకోరికపై తిరిగి తెరనలంకరించినది.

అనుపమ వారి తలాఖ్

తా: రాజేంద్రకుమార్, కామినికదమ్, అశ్విని, యశోధరాకట్జు.

దర్శకత్వం: మహేశ్ కౌల్. సంగీతం: సి. రామ్‌చంద్ర.

మనోహర్ - సికింద్రాబాద్.

ఆటల సమయాలు: 3-30, 6-30, మరియు 9-30 గం॥

(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, అక్టోబర్ 25

ఉ॥ 6-30 సుప్రభాత్ [ఎ.రి], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, [విజయవాడ నుండి రిలే] 7-00 తె-వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమము [విజయవాడ నుండి రిలే] 7-30 వార్తగోష్ఠి [ఎ.రి], 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఎస్.వి. దేశపాండే [ఎ.రి], 8-45 చిన్నపిల్లలకు కొత్త హిందీ పాటలు 9-00 పిల్లలకార్యక్రమము [హిందీ] 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12 30 చిత్రజగత్ 1 00 రంగవల్లి (స్త్రీల కార్యక్రమము, రచన మాల, మీరు కోరిన పాటలు, ఇష్టాగోష్ఠి, మంగళం, 1-30 టి. టి- సీత 1-50 తె- వా, 2-00 శాస్త్రీయ సంగీత్ [రి], 2 10 ఉ-వా, 2-20 బాలవినోదం, చిన్న పిల్లల కార్యక్రమము, రారండోయ్, సోమరి సూరన్న వాటిక, పొట్టిబావ విదేశయాత్ర [మొదటి భాగం], పాట నేర్చుకో, మీఉత్తరాలు, ఏది వింధాం 3-00 రేడియో సంగీత్ సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 4-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, కుటుంబసమస్యలు, పిల్లలు లేని గృహిణి రూపకం, లలిత సంగీతం 7-00 తె-వా, 7-15 కన్నడ శోతలకు 7-30 హైదరాబాద్ బి వరె 8-30 (ఢిల్లీనుండిరిలే) 8 45 సుగమ్ సంగీతం [రి], 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సంగీత సమ్మేళన [ఢిల్లీ నుండి రిలే] 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె, 8-45 టి.టి. సీత, వి- కుప్పుస్వామి: వయొలిన్, ఎ-వెంకటేశ్వరరావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 శాస్త్రీయ సంగీతం (రి), 2-20 హైదరాబాద్ ఎ వరె 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము [దాజారామం [గ్రామ చిత్రణం, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము నవ చైతన్యము రూపకం, 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (తిరుచ్చినుండి రిలే) 9-00 హైదరాబాద్ ఎ వరె 9-15 లలిత సంగీత్ (ఎ-రి), 9-30 హైదరాబాదు ఎ వరె, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు 7-00 తె-వా, 7-15 అమరవాణి, సంస్కృత కార్యక్రమము 7-30 వాద్య బృందం 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం- వా, 8-30 పాలవెల్లి, చిన్నపిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్- పివాకపాణి (ఎ-రి), 1 00 బేగమ్ అక్బర్ (ఎ-రి), 1-30 లలిత సంగీతం [ఎ-రి] 1-50 తె-వా, 2-00 చండీదాస్ సంగీత రూపకం, రచన: రజని (ఎ-రి), 3-00 సంగీత్ సమ్మేళన్, షేక్ చినమౌలా సా హెల్: (మద్రాస్ నుండి రిలే) 4-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, [దాజారామం, గ్రామచిత్రణం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము నవ చైతన్యము, రూపకం 7-30 సంగీత్ సమ్మేళన్ (మద్రాసునుండి రిలే) 9-00 అం-వా 9-15 నేటి సమస్యలు [ఎ-రి] 9-30 1959 సం॥లో సంగీతపోటీలో 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

చైనా-పాకిస్తాన్లను వెళ్ళగొట్టాలి

ప్రజా పరిషద్అధ్యక్షుని విజ్ఞప్తి

జమ్మూ అక్టో 22

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో విదేశీ దురాక్రమణను తొలగించవలసేందుకు భారత ప్రభుత్వం పూనుకోవాలని నిన్న ప్రజా పరిషద్ అధ్యక్షుడు శ్రీ ప్రేమరాజ్ డోగ్రా ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ కోరారు. గడచిన 12 సంవత్సరాలుగా పాకిస్తాన్ మూడో వంతు భాగాన్ని (జమ్మూ-కాశ్మీర్లో) ఆక్రమించుకొని ఉంది- ఇక ఇప్పుడు చైనా కూడా తయారై లద్దాక్‌లోని 2500 మైళ్ల ప్రాంతాన్ని ఆక్రమించింది- ఈ పరిస్థితివల్ల రాష్ట్ర ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారన్నారు-

చైనా-పాకిస్తాన్లను వెళ్లగొట్టాలి అని ఆయన భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు-

నగర వార్తలు

నల్లమందువినియోగదార్లకు పర్మిట్లు

జిల్లాల్లో కలెక్టర్ల కార్యాలయాల్లో హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో డిప్యూటి ఎక్సైజు కమీషనరు కార్యాలయంలో 1959 మేమాసాంతం లోపుగా తమ పేర్లు నమోదు చేయించుకోలేకపోయిన తెలంగాణాలోని నల్లమందు వినియోగదారులకు ఒకవేళ వారు యీసంబంధంలో ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ప్రభుత్వజారీదాలో ప్రకటింపబడిన తేదీలగాయతు ఒక నెలలోపుగా దరఖాస్తులు పెట్టుకున్నట్లయితే పర్మిట్లు జారీ చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. నల్లమందు అభ్యాసం వున్న కొందరు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రభుత్వము యీ చర్య గయికొన్నది. కాబట్టి ఇటువంటివారు పై అధికార్లకు నియమిత గడువు లోపుగా నిర్ణీత ఫారములో దరఖాస్తులు పెట్టుకోవచ్చును. దరఖాస్తుతో వైద్యసర్టిఫికెట్లను జతపర్చవలెను. దరఖాస్తు ఫారములను పైన పేర్కొన్న కార్యాలయాలనుంచి ఫారం ఒక్కంటికి 13 నయా పైసలు చెల్లించి పొందవచ్చును.

శ్రీ పుచ్చా వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి సన్మాన సభ

80 సంవత్సరాలనుంచి, నాట్య సంగీతములయందు అపారకృషి చేస్తున్న శ్రీ పుచ్చా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిని సన్మానించుటకై ఒక కమిటీ ఏర్పడినది. అధ్యక్షులుగా శ్రీ వప్పు సోమసుందరం (అడ్వొకేటు), కన్వీనరుగా శ్రీ వరికల్లి విశ్వనాథ శాస్త్రి ఎం. ఏ నియుక్తులయినారు.

నవంబర్ ఆఖరులో జరుగగల ఈ సన్మానసభ ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

రాష్ట్ర గన్నీస్ మర్చంట్సు అసోసియేషన్

ఆంధ్ర ప్రదేశ్ గన్నీస్ మర్చంట్సు అసోసియేషన్ సర్వసభ్యసమావేశము కిషన్‌గంజ్‌లో 15వ తేదీన జరిగి నూతన సంవత్సరమునకు కార్యవర్గముగా యీక్రిందివారిని ఏర్పాటు చేసుకొనిరి:-

బెజుగం కమలయ్య (అధ్యక్షులు), గారిశెట్టి వన్నయ్య [ఉపాధ్యక్షులు], ఖంజీబాయి (కార్యదర్శి), కన్నెగుళ్ల శంకరయ్య (సహాయ కార్యదర్శి), చిగుర్లపల్లి లింగయ్య (కోశాధికారి), శ్రీ రామకిషన్, జి. గోపాల వీరయ్య, వీర్‌చందునర్సి, గుడికాడి మల్లయ్య, షా- లాల్ జి పరబత్, బచ్చు బాలయ్య, వాల్ జి ఖంజి, షా. హీరచంద్ వాల్ జి, వ్యాసాలరాజయ్య చిట్టం లాలయ్య.

అఖిలభారత క్రీడా సంస్థ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో ఉపకార్యదర్శి, శ్రీ కె. ఆర్. రామచంద్రన్, అఖిలభారత క్రీడా సంస్థ కార్యదర్శిగా నియమించబడ్డారు. 15 గురు సభ్యులు గల యీ సంస్థను యీ ఏడాది మార్చి లో పునర్నిర్మించారు. ఆటలకు సంబంధించిన అన్ని విషయాలను గురించి యీ సంస్థ భారతప్రభుత్వానికి సలహాలిస్తుంది.

"ఇంగ్లీష్ చానెల్"ను దాటడానికి అయినఖర్చులో కొంతభాగంగా కుమారి ఆరతిసాహాకు భారత విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి, మంత్రి తనవిచక్షణనుపయోగించి ఇవ్వదగిన ప్రత్యేకనిధిలోనుంచి రు. 5000లు విరాళంగా ఇచ్చారు.

అమెరికా ఋణం ఇచ్చేవిధానంలో మార్పు

ఇండియాకు ప్రయోజన కరమేనని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22

అమెరికాఅభివృద్ధిఋణనిధి ఋణం యిచ్చే విధానాన్ని యిటీవల మార్చుకోవడం పరోక్షంగా ఇండియాలాటి వెనుకబడిన దేశాలకు ప్రయోజన కరమనీ, పశ్చిమ ఐరోపాదేశాలనుండి ఎక్కువ ఆర్థిక సహాయం లభించడానికీ, వ్యాపారాభివృద్ధికీ దోహదం చేయుననీ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అమెరికా అభివృద్ధి ఋణంలోని కొంత భాగాన్ని భారతదేశం యింతవరకూ పశ్చిమ ఐరోపాదేశాలలోని పరికరాల కొనుగోలుకు వినియోగిస్తున్నది. అయితే ఋణంయిచ్చే విధానములో మార్పువలన భారతదేశము పశ్చిమ ఐరోపా దేశాలనుండి వస్తువుల్ని కొనడానికి వీలవదు.

నిన్న వాషింగ్‌టన్‌లో ప్రకటించిన కొత్తఋణ విధానంవలన ఇండియాకు యిప్పటికే మంజూరిచేయబడిన 1950 లక్షల డాలర్ల ఋణంలో ఎట్టిమార్పూ రాదని అమెరికా రాయబారి కార్యాలయ ప్రతినిధి అన్నారు.



ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దృశ్యమిది

మానవకోటి యోగక్షేమాలకు ఐక్యరాజ్యసమితి కృషి

అక్టోబరు 24 తో ఐక్యరాజ్యసమితి చరిత్రలో 14 సంవత్సరాలు నిండినవి. మొట్టమొదట 1945లో 51 రాజ్యాలు సమావేశమై ఆమోదించిన ప్రణాళిక (చార్టర్)తో ఈ ప్రపంచ సంస ఏర్పాటయింది.

ఈనాడు ఈ సంస్థలో 82 దేశాలకు సభ్యత్వం ఉన్నది. సమితి సర్వప్రతినిధి సభ [జనరల్ అసెంబ్లీ]లో పెద్ద రాజ్యమైనా, చిన్నరాజ్యమైనా అన్నిటికి సమానహోదా, అధికారం, హక్కు ఉంటుంది- సమితి ప్రణాళికలక్ష్యాలను పెంపొందించటానికి అన్ని దేశాలు తమతమ అభిప్రాయాలు వెలిబుచ్చి, వాటినన్నిటిని సమన్వయ పరుచుకోటానికి ఈ సభలో ప్రయత్నిస్తారు.

శాంతి పరిరక్షణ, నిరాయుధీకరణ, పరమాణుశక్తి శాంతికాల ఉపయోగాలు, ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, పరపాలనక్రింద ఉన్నప్రదేశాల (పెరిటరీలు) ప్రజల సంక్షేమం, మానవస్వత్వాలు, శరణార్థులస్థితి, అంతర్జాతీయ న్యాయసూత్రాలను బలపరచటంవంటి అనేక ముఖ్య సమస్యలను సర్వప్రతినిధి సభ చర్చిస్తుంటుంది.

ఈసర్వప్రతినిధిసభ చేసేనిర్ణయాలు, సభ్యరాజ్యాలకు సిఫార్సుల రూపంలో ఉంటవి. ఒక దేశపు పార్లమెంటువలె చట్టాలుచేసే అధికారం ఈసభకు లేదు గనుక ఏ విషయమైనా, సిఫార్సు రూపంలోనే అది చెబుతుంటుంది. ఈ సిఫార్సులను ఆమోదించి తీరాలన్ని నిర్బంధం ఏమీ లేకపోయినప్పటికీ ప్రపంచంలో అధికసంఖ్యాక రాజ్యాల [దేశాల] అభిప్రాయం ఈ నిర్ణయాలలో ప్రతిబింబిస్తుంటుంది గనుక వీటికి చాలబలం ఉంటుంది.

ఏటా ఒకసారి 3 నెలలపాటు సర్వప్రతినిధిసభ సమావేశాలు జరుగుతుంటవి. అవసరమైతే ప్రత్యేక సమావేశమో, అత్యవసర సమావేశమో జరుగుతుంది. ఈ సంస్థ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని రూపొందించగలదు కనుక దీనికి చాల పలుకుబడి ఉన్నది.

ప్రస్తుతం సర్వప్రతినిధి సభ 14వ సమావేశం జరుగుతున్నది.

ఇన్ని ప్రభుత్వాల ప్రతినిధులు ఈ సమావేశాలకు చేరుతుంటారు గనుక పరస్పరం ఒక ప్రభుత్వం అభిప్రాయాలు మరొక ప్రభుత్వం తెలుసుకొనటానికికూడా ఇది మంచి అవకాశం ఇస్తుంటుంది. దాదాపు ఈ సభ సమావేశాలన్నికూడా ప్రజలు వెళ్లి చూడవచ్చును. ఈ సభ శాలూకు పనిలో ఎక్కువ భాగాన్ని నిర్వహించే ఉపసంఘాలు ఏడు ఉన్నవి. వాటి సమావేశాలుకూడా ప్రజలు ఎవరైనా చూడవచ్చును.

శాంతి, సద్భావాలతోనం దేశాల మధ్య సహకారం సాధనకూ కృషి చేయటంలో సమితి కృషి పటుతరంగా జరగటానికి దాని అనుబంధ సంస్థలు ప్రజారోగ్యం, ఆర్థిక, సాంఘికాభివృద్ధి వంటి విషయాలలో బడుగుదేశాలలో ఎంతో కృషి చేస్తున్నవి.

ఐక్యరాజ్య సమితి 1947 నుంచీ తన అనుబంధ సంస్థల సహకారంతో అడిగిన దేశాలకు సాంకేతిక సహాయం ఆర్థికాభివృద్ధి సాధనకు అందజేస్తున్నది. 1949లో సమితి సర్వప్రతినిధి సభ విస్తృత సాంకేతిక సహాయకార్యక్రమాలను ఆమోదించింది. ఈ కార్యక్రమాలకు సభ్యదేశాలుగాని, ప్రత్యేక సంస్థలుగాని, లేదా ఈఉభయులుగాని విరాళాలు ఇవ్వటం జరుగుతుంది.

ఈ విస్తృత కార్యక్రమం క్రింద దాదాపు 120 దేశాలు పెరిటరీలకు సాంకేతిక పరిజ్ఞానం అందజేయటానికి గాను 70 దేశాలనుంచి 5.000 మందికిపైగా అర్హులైన సాంకేతిక నిపుణులను సమితి నమీకరించింది- వెనుక చిక్కిన దేశాలవారు ఆయా రంగాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పొందటానికి వీలుగా సమితి ఫెలోషిప్పులు [సహాయ వేతనాలు]కూడా ఇస్తుంటుంది. ఆయా ప్రాంతాలలో శిక్షణ కేంద్రాలు, విద్యార్థులు [సెమినార్స్] ఏర్పాటుచేసి ఆయా సాంకేతిక రంగాలలో పలుదేశాలు తమతమ అనుభవాలను, ఆలోచనలను పరస్పరం తెలుపుకొనే అవకాశం కల్పిస్తుంటుంది.

కనుక సమితి వార్షికోత్సవం జరపటం అంటే ఒక్క సర్వప్రతినిధిసభకే గాక ఈ యీ ప్రత్యేక రంగాలలో కృషిచేసే దాని అనుబంధ సంస్థలన్నిటికీ తోరణాలర్పించటమే అవుతుంది. అంటే మానవకోటి కల్యాణానికి జరిగే సత్కృషిని ఏటా ఒకసారి అందరూ మననం చేసుకోవటం అవుతుంది.

నగర నిర్మాణ పథకాల రచయితల బాధ్యత

నగర, గ్రామ నిర్మాణ వ్యవహారాలగోష్ఠికి రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

బొంబాయిలో యీనెల 19నుంచి 26వ తేదివరకూ జరుగుతున్న నగర, గ్రామ నిర్మాణ వ్యవస్థ వార్షిక గోష్ఠి సందర్భంలో రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ భారత నగర నిర్మాణ పథకాల రచయితల వ్యవస్థకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపారు.

ఆ సందేశంలో ఇలా వుంది: "భారత నగర నిర్మాణ పథక రచయితల వ్యవస్థకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను. జాతీయ పురోభివృద్ధి రంగానికి చెందిన అనేక విషయాలలో ముందుగా పథకాలు తయారుచేసి ముందుకు సాగవలసిన యీరోజులలో నగర నిర్మాణ పథక రచయితలమీద గురుతరమైన బాధ్యతవున్నది. భారత దేశంలోని నగరాలనేమి, గ్రామాలనేమి అభివృద్ధి చేయడానికి జరుగవలసిన కృషి ఎంతో వుంది కొన్ని పెద్ద పట్టణాల విషయాలలో యీ విధమైన కృషి అప్పుడే ప్రారంభమైంది. ఈ కృషి ముందుకు కొనసాగి మన 5 లక్షల గ్రామాలూ నగర నిర్మాణ పథకాల రచయితలు గడించిన అనుభవాన్ని వినియోగించుకుని అభివృద్ధి చెందగలవని ఆశిస్తున్నాను.

ఈనెల 19 నుంచి 26 వరకూ జరుగనున్న గోష్ఠి విజయవంతం కావాలని కోరుతున్నాను-"

ప్రకటన

బాపట్ల సబ్ కోర్టులో

O. S. 50/57.

గొట్టిముక్కల వెంకటేశ్వర్లు - వాది.

and

2. ప్రతివాది:- అబ్బరాజు వెంకటసుబ్బారావుగార్కి, సా॥ హైదరాబాద్-

యీ నెంబరు ప్లయింటు పరిహారముల వెంబడి డిక్రీ యుండులాగున డిక్రీని సవరణ చేయించుమని కోరుచూ వాది I. A. 1928/58 రుపు దాఖలుచేసిన పిటిషను నోటీసు నిమిత్తము 4-11-59 తేదికి వాయిదా వేయబడియున్నది గాన ఆక్షేపణలున్నయెడల సదరు తేదిన ఉదయము 11 గంటలకు సదరు కోర్టువారి యెదుట హాజరయి తెలుపుకోవలయును. లేనియెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

కోన వెంకట్రావు పంతులు,

వాది తరపు అడ్వొకేటు.

19-10-59

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

20-11-59 తేదిన తిరుపతినుండి శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, పళనివగైరా 45 క్షేత్రములుదర్శించు సంపూర్ణ దక్షిణ దేశయాత్ర.

రెండుపూటలు బ్రాహ్మణభోజనము స్నాన దర్శనాదులకు కాగల గుర్రంబండి, రిక్షాబండి చార్జీలు, కూలీలు, ఖర్చులు, సత్రం బాడుగలు, వగైరాలతోసహా కొర్డిసీట్లు మాత్రమే కలవు. కెపాసిటీకి మించి బుక్ చేయము. } రూ. 125/-

వివరములకు:-

ప్రొప్రైటర్ కె. యస్. చౌదరి, బి. ఎ.

తిరుపతి, చిత్తూరుజిల్లా.

"ఈ బోనసుతో నాకోజత బంగారపు గాజులు కొంటానన్నారు తను. కాని నేనే తనకో సైకిలు కొనుక్కోమని నిర్బంధపెట్టాను. సహజంగా అత్యుత్తమమైన దానిని కొన్నాము-హెర్క్యులిస్"

హెర్క్యులిస్‌కు ఎంతైనా త్యాగంచేయవచ్చు. ఎందుకంటె—అది నిజానికి సైకిల్ కంటె ఎక్కువైనది, అది మీ ప్రాణమిత్రుడు. దాని అందవందాలవల్ల, సునాయాసంగా వెళ్లేది కావడంవల్ల అది మీరు కొనవలసిన అత్యుత్తమ రకమైన సైకిల్.

తయారీ: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు

మీ సైకిల్ మీకు పెట్టుబడి

హెర్క్యులిస్

మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం

విజయవంతమైన 6వ సంయుక్త వారము

ముక్కోటి ఆంధ్రుల ఉత్తమ జానపద చిత్రము.

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎడ్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.

సంగీతం: టి. వి. రాజు. మాటలు & పాటలు: సముద్రాల (జూనియర్)

దీపక్ మహల్ హైదరాబాద్. 2-0, 6-0, 9-30. రాజేశ్వర్ సికింద్రాబాద్. 2-15, 6 0, 9-30.

రాజరాజేశ్వరి వరంగల్.

[Nima] — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వనూర్యవాంగ్మయం
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఈస్ట్ మారేడ్‌పల్లి హైదరాబాద్
ఫోన్ నం. 4412

హైదరాబాద్, అక్టో 23
వల్లి ఒక్కంటికి [illegible] శేర్లు

దొడ్డు లియ్యం	81-0-0	88-0-0
వెంకట్లు కొ.	81-0-0	84-0-0
పొంబర్లు పా.	78-0-0	77-0-0
కొత్తసాంబార్లు	78-0-0	76-0-0
నూకలు	40-0-0	50-0-0
వరంగల్ సాం.	78-0-0	81-0-0
కందులు పెద్దవి	78-0-0	84-0-0
కందులుచిన్నవి కొ.	82-0-0	55-0-0
మినుములు	58-0-0	65-0-0
సెనగలు	45-0-0	48-0-0
తెల్లం	55-0-0	72-0-0
పెసర్లు కొ.	54-0-0	55-8-0
తు. కొ.	58-0-0	54-0-0
వడ్లకొన్నలు	88-0-0	89-0-0
మిరపకాయలు	280-0-0	8[illegible]-0-0
పసుపు	115-0-0	130-0-0
ఉల్లిగడ్డ కొ.	20-0-0	28-0-0
చింతపండు కొ.	150-0-0	200-0-0
వల్ల పులవలు	80-0-0	80-8-0
తెల్ల నువ్వులు	93-0-0	104-0-0
వడ్లలు		
లోధర్ చక్కెర	[సంచికి]	
పెద్ద కందిపప్పు	85-0-0	90-0-0
చిన్నకందిపప్పు	70-0-0	80-0-0
పెసరపప్పు	55-0-0	56-0-0
పెసరపప్పు	72-0-0	78-0-0
మినుపపప్పు	72-0-0	76-0-0
ఆముదాలు		
లంకపిండి	59-0-0	60-0-0
ఇలాతికాయ చి.	45-0-0	60-0-0
యెర్ర నువ్వులు	92-0-0	98-0-0
యెర్రబొబ్బర్లు 12 శేర్ల మణుగు		
అల్లం	6-0-0	7-0-0
యెల్లిగడ్డ	10-0-0	10-8-0
పల్కునూనె	16-0-0	16-12-0

ఈ వర్తకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చు తెప్పించుకోవచ్చును—

.....

వైండి బంగారం ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
పిద్దంబర్ బజార్, ఫోన్ నెం 489
హైదరాబాదు, అక్టోబర్ 22

బంగారం	124-4-0
ఆర్నోర్ ఫిలుపు	124-8-0
వసరను	80-4-0
వెండి 100 తు	2[illegible]6-0
[illegible] తు 10	2[illegible]1-8

న్యూయార్క్ వర్తక

న్యూయార్క్, అక్టోబరు 23

ప్రారంభం	32.-30
ముగింపు	

కర్ణాటక సంగీతంలో రేడియో సంగీత సమ్మేళనం

అక్టోబర్ 25 న మద్రాసు
ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టో 23

కర్ణాటక సంగీతంలో ఆకాశవాణి నిర్వహిస్తున్న అఖిల రేడియో సంగీత సమ్మేళనాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ 25 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బాలల చిత్ర ప్రదర్శన మందిరంలో ప్రారంభిస్తారు.

హిందూస్థానీ సంగీతంలో నిర్వహించే రేడియో సంగీత సమ్మేళనానికి అక్టోబరు 24 న ఢిల్లీలో రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

మద్రాసులో యీ సంగీత సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరిగినతర్వాత మేనెల చివర్లో మోలాసాపాలు బృందం నాగస్వరకచేరీ జరుగుతుంది. అంతకు ముందు స్వీట్ మేరీస్ కళాశాలకు చెందిన బృందం ప్రార్థనగీతం పాడుతారు. ఈ పిదాది రేడియో సంగీత పోటీలో బృందగానానికి పై బృందం మొదటి బహుమతిని గెల్చుకున్నది. రేడియో సంగీత సమ్మేళనం యీ ఏడు 25 నుంచి 31 వరకూ ఒక వారం రోజులపాటు జరుగుతుంది- దక్షిణ భారత దేశానికిచెందిన అనేక ప్రముఖ సంగీత విద్వాంసుల కచ్చేరీలుంటాయి. హైదరాబాదు, విజయవాడ, బెంగుళూరు, తిరుచి కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక కచ్చేరీలను మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది-

మద్రాసులో అహూతుల సమక్షంలో జరిగేకచ్చేరీలలో యీ క్రింది వి ఉన్నాయి:-

అక్టోబరు 26వ తేదీ రాత్రి 9-30 గంటలకు శ్రీమతి డి-కె-పట్టమ్మాళ్, అక్టోబరు 27 వ తేదీరాత్రి 7-30 గంటలకు శ్రీ మధురమణి అయ్యర్, అక్టోబరు 28 రాత్రి 7-30 గంటలకు టి బృంద, టి-ముక్త, అక్టోబరు 30వ రాత్రి 8 గంటలకు శ్రీ ఆర్-కె-శ్రీకంఠన్, అక్టోబరు 30వ తేదీ ఉదయం 8-15 గంటలకు రాగం, తానం, పల్లవి. శ్రీరామ్నాడ్ కృష్ణన్, అక్టోబరు 31 వ తేదీ రాత్రి 7-30 గంటలకు లలితసంగీతం, టి ఎస్-భగవతి, ఎ-పి- మల్లిక్, ఎ. నిత్యకళ, యం-ఎస్-పద్మ, పి-కె-రాధ, పి-కె-రామచంద్రన్, పి. సుశీల, టి-యం-తంగప్ప, కె-వీరమణి-

మద్రాసులో జరిగే కచ్చేరీలలో వయొలిన్ వక్కవాద్యాలు వాయించే వారిలో మైసూరు టి చౌడయ్య, కోయంబత్తూరు వి-దక్షిణామూర్తి, టి-అభిరామసుందరి, లాల్‌గుడి జయరామన్, మయూరం గోవిందరాజపిళ్ళై, ప్రముఖులు. పాల్‌ఘాట్ మణిఅయ్యర్, పళని సుబ్రమణ్యపిళ్లై, గురువాయూర్‌దొరై, తిరుచి శంకరన్, పాలఘాట్ కుంజుమణి, మృదంగం, పక్కవాద్యమూ, ఉమయాలపురం కోదండరామ అయ్యర్, ఆలంగుడి రామచంద్రన్, ఆర్-ఎస్-కృష్ణమూర్తి రావు ప్రభృతులు ఘటం వాయిస్తారు-

ఈసందర్భంలో యితర కేంద్రాల నుంచి జరిగే రిలేలో యిటీవల జరిగిన రేడియో సంగీత పోటీలో గెలుపొందినవారి కచ్చేరీ అక్టోబరు 25 రాత్రి 9-30 గంటలకు ఢిల్లీ కేంద్రం నుంచి జరుగుతుంది-దానిని మద్రాసు కేంద్రం రిలేచేస్తుంది- అక్టోబరు 29 రాత్రి 8-30 గంటలకు సంగీతశాస్త్ర ప్రారంభోపన్యాసాల సంగ్రహ విశేషాలతో కూడిన రేడియో ప్రత్యేక ప్రసారమౌతుంది.

విజయవాడ- హైదరాబాద్

విజయవాడ కేంద్రం నుంచి అక్టోబరు 28 రాత్రి 9-30 గంటలకు శ్రీ టి ఎస్. స్వామినాథపిళ్ళై, పిల్లనగ్రోవి కచ్చేరీ, అక్టోబరు 30 వ తేదీ రాత్రి 9-30 గంటలకు పాలఘాట్ కె-వి-నారాయణస్వామి గాత్రకచ్చేరీ, అక్టోబరు 31వతేదీరాత్రి 8-15 గంటలకు శ్రీ వాసా కృష్ణమూర్తి వీణ కచ్చేరీ మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది- హైదరాబాదు కేంద్రంనుంచి అక్టోబర్ 29 రాత్రి 7-30 గంటలకు ప్రసారమయ్యే యం- బాలచందర్ వీణ కచ్చేరీ. అక్టోబరు 31 వ తేదీ రాత్రి 9-30 గంటలకు శ్రీ బాలమురళీకృష్ణ గాత్రకచ్చేరీ కూడా మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది.

ఇతర కేంద్రాల నుంచి

బెంగుళూరు కేంద్రం నుంచి అక్టోబరు 26వ తేదీ రాత్రి 7-30 గంటలకు ప్రసారమయ్యే శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు వయొలిన్ కచ్చేరీ, అక్టోబర్ 29 వ తేదీ రాత్రి 9-30 గంటలకుజరిగే శ్రీ ఎం-ఎల్-వసంతకుమారి గాత్రకచ్చేరీ, అక్టోబరు 31వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారమయ్యే యం-డి- రామనాథన్ గాత్రకచ్చేరీలుకూడా మద్రాసు కేంద్రం రిలేచేస్తుంది-

తిరుచి కేంద్రం నుంచి ప్రసారమై మద్రాసు కేంద్రం రిలే చేసే కచ్చేరీలలో యీ క్రిందివి ముఖ్యమైనవి:- అక్టోబరు 25 రాత్రి 7-30 గంటలకు అలత్తూర్ సోదరుల గాత్ర కచ్చేరీ, అక్టోబరు 27రాత్రి 9-30 గంటలకు శ్రీ ఎం- ఎం- దండపాణి దేశికరు గాత్ర కచ్చేరీ, అక్టోబర్ 30 మధ్యాహ్నం 3 గంటలకు అంబల పూజా సోదరుల నాగస్వర కచ్చేరీ, అక్టోబరు 31 రాత్రి 8-15 గంటలకు తిరువయ్యా మణి అన్నా స్వామి భాగవతార్ కథాకాలక్షేపం-

సుగమ సంగీత ప్రత్యేక కార్యక్రమాలు ఎక్కువమంది శ్రోతలను ఆకర్షించగలవు- నవంబరు 1 వ తేదీ మధ్యాహ్నం. 3-30 నుంచి 4 వరకూ అదేరాత్రి 9-30 నుంచి 10 గంటల వరకూ రెండు సుగమ సంగీత కార్యక్రమాలు ప్రసారమౌతాయి- నవంబరు 2 వ తేదీ ఉదయం 8-30 నుంచి 9 వరకూ, సాయంత్రం 5-30 నుంచి 6 వరకూ రాత్రి 8 30 నుంచి 9 వరకూ మరో మూడు సుగమసంగీత కార్యక్రమాలు ప్రసారమౌతాయి-

చక్కెర విషాద చరిత్ర:

అధిక ధరలు అసలు కారణాల దర్యాప్తు సంఘాన్ని వేయండి

ప్రభుత్వ పంపిణీ విధానాలేతప్ప వర్తకుల బాధ్యత ఏమీలేదని కాన్పూర్ తీర్మానం

కాన్పూర్, అక్టో 23

దేశంలో పంచదార ధరలు ఎరగడానికి కొంతవరకయినా వర్తకులే కారణమన్న ఆరోపణను ఖండిస్తూ సుప్రీంకోర్టుజడ్జిగాని హైకోర్టుజడ్జిగాని అధ్యక్షుడుగా ఉండే ఒక విచారణ సంఘాన్ని నియమించి చక్కెర ధరల పెరుగుదలకు నిజమయిన కారణాల్ని కనుగొనవలసిందిగా నిన్న అఖిలభారత పంచదార వర్తకుల సంఘం తీర్మానించింది-

చక్కెర ధరల పెరుగుదలకు అసలు కారణాలు తెలియక ఊరికే చక్కెర మీద కంట్రోలు ఉంచినంత మాత్రాన లాభం లేదనీ, యీ కంట్రోలు వల్ల వర్తకులకు నష్టం వాటిల్లడం అటుంచి కంట్రోలును ప్రజలు కూడా కోరలేదనీ, యీ పరిస్థితి గమనించి అసాంఘిక శక్తులు బెల్లం, కలకండల ధరలు కూడా పెంచి మరింత క్లిష్టతనాపాదిస్తున్నారనీ తీర్మానంలో ఉంది.

దేశంలో వచ్చేపదుపంచదార గడ్డు ఉత్పత్తికి చర్యలు తీసుకొని నవంబరు 1 నుండి చక్కెర కంట్రోలు తొలగించాల్సిందిగా ప్రభుత్వాన్ని యీసమావేశం కోరింది.

చక్కెర కేటాయింపు, పంపిణీవిధానాల్లో ప్రభుత్వం కొందరు స్వార్థపరులకు అండగా అనుసరిస్తున్న విధానాల వల్ల ధరలు పెరిగాయి కనుక యీపరిస్థితికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని సమావేశం పేర్కొన్నది-

పంచదారమీద తక్కువ లాభానికి ఎక్కువ రకంగా మార్కుచేసి మిల్లు యజమానులు తేలికగా కొనుగోలు దార్లనుండి అధిక ధరలు గుంజుకోగలుగుతున్నారని తీర్మానంలో ప్రస్తావించబడింది-

.....

అమెరికా ఉక్కుకార్మికుల సమ్మెస్థితి యథాతథం

ఐక్ అభిప్రాయానుసారం
జరిగిన తీర్పుపై స్టే ఉత్తర్వు

ఫిలడెల్ఫియా, అక్టోబర్ 23

అమెరికా ఉక్కు పరిశ్రమ కార్మికులసమ్మె ప్రెసిడెంట్ ఐజన్‌హోవర్ జోక్యంవల్ల విరమించబడి 80 దినాలు కార్మికులు పనిచేయాలన్న కోర్టు ఇన్‌జంక్షన్‌కు గురైనప్పటికీ తిరిగివర్కర్లు అపీల్ చేసుకోగా ఆ ఉత్తర్వుపై ఫెడరల్ కోర్టు స్టేచ్చినందునయథాస్థితిలో పడింది-

14 వారాలనుండి సాగుతున్న ఉక్కుకార్మికుల సమ్మెవిరమింపజేయడం రాజ్యాంగ విరుద్ధమని కార్మిక యూనియన్ వారించింది-

ఫెడరల్ జడ్జి సమ్మెను విరమించి కార్మికులు 80 రోజులు పనిచేయాలని టాఫ్ట్‌హార్ట్లీ చట్టం ప్రకారం తీర్పునిస్తూ యూనియన్ తరఫున అపీలు చేసుకొనే అవకాశంకూడా ఇచ్చాడు ఆ అపీలుపై ఉత్తర్వుకు స్టే సాధించబడింది-

కాబట్టి ఇప్పుడు అసలు విచారణ పూర్తి అయి తీర్పు ఇవ్వబడేవరకు సమ్మె కొనసాగించే అధికారం కార్మికులకు లభించింది-

నిన్న ఆగస్టాలో జరిగిన విలేఖరుల గోష్ఠిలో ఐక్ యీపరిస్థితిని ప్రస్తావించి దేశాన్ని ప్రస్తుత క్లిష్టతనుండి కాపాడాలంటే టాఫ్ట్‌హార్ట్లీచట్టం సరైనదికాదనీ మరేవిధానమైనా కనుగొనబడాల్సిన్నదన్నాడు-

అనంతపురం జూనియర్ ఇంజనీర్ ఆఫీసులో అగ్ని ప్రమాదం

21వ తేది రాత్రి రికార్డులన్నీ బూడిద

అనంతపురం, అక్టో 23

అనంతపురం న్యూహౌస్పిటల్ సమీపానగల జూనియర్ ఇంజనీర్ కార్యాలయంలో 21వ తేది రాత్రి అగ్నిప్రమాదం సంభవించి మొత్తం రికార్డులన్నీ తగులబడి పోయాయి. ఆ రాత్రి 7-8 గంటలమధ్య పెద్ద ప్రేలుడు విని వించిందట. అప్పటికి కార్యాలయం మూసివేశారు. మంటలు వ్యాపించాయి కార్యాలయం తెరిచిచూడగా అంతా మసిఅయి ఉంది-

రాకపోకలు

దుకాణములకు మినహాయింపు

హైదరాబాద్, అక్టోబర్ 23

దీపావళివండుగ దృష్ట్యా, ఆంధ్రప్రాంతంలోని 1947 మద్రాసు దుకాణములు, వ్యాపార సంస్థల చట్టం వర్తించు దుకాణములు, వ్యాపార సంస్థలన్నింటినీ సరదు చట్టంలోని 7[1], 11[1] 11[2], 13[1], 16[1] వ సెక్షనుల నిర్బంధంనుంచి మరొకరోజువరకు అంటే 1-11-59 తేదీన అనగా 30-10-59 తేదీనుంచి 1-11-59వ తేదీవరకు సరదుచట్టం నిబంధనల క్రింద ఆంధ్రప్రదేశ్ లేబర్ కమిషనర్ మినహాయించారు.

—...

కమ్యూనిస్టు పార్టీకి 50మంది హరిజనుల రాజీనామా

జన్నారం, అక్టో 23

మెదకు జిల్లా, నర్సాపురం తాలూకా, జన్నారం గ్రామ హరిజనులు శ్రీ పుప్పా పయ్య, శ్రీ గూడెం నాగయ్య, శ్రీ దాసని నర్సయ్య, శ్రీ కంది పెద్దనర్సయ్య వగైరాలు (50) మంది కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెసులో చేరినారు.

....—

తెలంగాణాలో మేరేజి ఆఫీసరు

హైదరాబాద్, అక్టో 23

ప్రత్యేక వివాహాలచట్టం [1954 సెంట్రల్] ప్రకారం తెలంగాణాలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌ను మేరేజి ఆఫీసరుగా నియమిస్తున్నారు. ఒకరికన్న ఎక్కువ మంది జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు ఉంటే సీనియర్ వ్యక్తి ఆ పదవికి నియుక్తులవుతారు.

ఇంజనీరింగు కళాశాలలకన్నా పాలిటెక్నిక్‌లు ముఖ్యం

కేంద్రమంత్రి శ్రీహుమాయూన్‌కబీర్ అభిభాషణ

విశాఖ, అక్టోబర్ 22

ఇంజనీరింగ్ కళాశాలల తెరవడంకన్నా పాలిటెక్నిక్‌ల విస్తరణపై మూడవ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యతనివ్వవలసినదని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలు శాస్త్రీయ పరిశోధనల మంత్రి హుమాయూన్ కబీర్ అన్నారు-

ఇంజనీరింగ్ కళాశాలలనుండి వచ్చే పట్టభద్రులకన్నా పాలిటెక్నిక్‌లనుండి వచ్చేవారు వెంటనే పరిశ్రమలలోనికి వెళ్ళే వీలుంటుందని దేశ పారిశ్రామికాభివృద్ధికి పాలిటెక్నిక్‌లు ఎక్కువ తోడ్పడగలవని అన్నారు వీరు-

రు. 16 లక్షలతో నిర్మింపబడ్డ ఎల్లెయి రామిరెడ్డి పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూటుకు శంకుస్థాపనచేస్తూ శ్రీ కబీర్ పై విధంగా అన్నారు.

తొలి ప్రణాళిక కాలంలో మన దేశమందు పాలిటెక్నిక్‌లలో విద్యార్థుల సంఖ్య 14600 ఉండగా ఇప్పుడు 25 వేలున్నది- మూడవ ప్రణాళిక కాంతంవరకు ఈ సంఖ్య 50 వేలకు మించగలదు-

...—

పరిమిత కుటుంబ సందేశం

దేశంలోని ప్రతిఇంటికి వెళ్ళాలని శ్రీ కర్మార్కర్

హైదరాబాద్, అక్టో 23

పరిమిత కుటుంబ సందేశాన్ని దేశంలో ప్రతి ఇంటింటికి వ్యాపింపచేయడమే కాక ప్రతి ఆస్పత్రిలో కుటుంబ పరిమితి సౌకర్యాల కల్పించడం ధ్యేయంగా ఈ ఉద్యమం నిర్వహింపబడుతున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి డి- వి- కర్మార్కర్ తెలిపారు-

ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం మహిళా నవజీవన మండలి సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తూ శ్రీ కర్మార్కర్ ఈ ఉద్యమం ప్రజల్లో క్రమంగా చొచ్చుకోపోతున్నందుకు తమ హర్షాన్ని ప్రకటించారు.

ఆరోగ్య విజ్ఞాన ప్రచారానికి కర్మార్కర్ మహిళా నవజీవన మండలికి రు. 20 వేల విరాళాన్ని వాగ్దానం చేశారు-

జైరామ్‌దాస్ దౌలత్‌రాం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

డాక్టర్ పి. వి. కాణే ఖాళీ చేసిన స్థానంలో రాజ్యసభకు అస్సాం మాజీ గవర్నర్ అయిన జైరామ్‌దాస్ దౌలత్‌రామ్‌ను భారతాధ్యక్షులు నామినేట్ చేశారు.

.....

గద్వాలలో చక్కెర గల్లంతు

(మా.వి)

గద్వాల, అక్టో 23

గద్వాలలో చక్కెర పంపకం మనిషి మనిషి బట్టి ధరలు మారుతున్నవి. ప్రభుత్వం నష్టపోయి వుండే అంగళ్లలో తేరు ఒక రూపాయి రెండు ఆణాలు ధర నిర్ణయం చేయబడినందున ఒక తేరుకు మించి దొరకదు. అయితే ధరలో దుకాణందారు దాహం తీర్చగలిగితే యెన్ని తేర్లయినా దొరకుతుంది ప్రభుత్వంవారు యీ అంగళ్ల వాళ్లకు చక్కెర తీసుకున్నవారి పంతకం తీసుకోవాలని నియామకం చేసింది. అయితే పంతకాల పుద్యమాలలో అరిచేతిన గద్వాల వ్యాపారులు అందుకేమీ భయపడడంలేదు వారి రికార్డులు నిండా పంతకాలు- పంతకం దాసుల ఇళ్ళలో చక్కెరకు కటకట- చక్కెర యీ రూపం అందుకోగానే అంగళ్లలో బెల్లంధరకూడ యించుమించు ఆకాశం అంటుతున్నది. ప్రతి అంగడిలోనూ చక్కెర దొరకగలదు: కాని ప్రతికలైన చదువుచుండే తెల్లగుడ్డలవారు అంగళ్ళకు వెళ్ళితే మాత్రం లేదనో, యింకా కాలేదనో అంటున్నారు.

.....

హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి సెప్టెంబరు నెలలో 22,765 మంది పాఠకులు వచ్చారు. 19931 పుస్తకాలు జారీ చేయబడినవి. బాలల విభాగానికి 4,070 మంది పాఠకులు వచ్చారు 7,474 పుస్తకాలు జారీచేయబడినవి. 1,370 మంది గ్రంథాలయ పక్షులకు 3,809 పుస్తకాలు ఇవ్వబడినవి-

.....

ఉస్మానియా విశ్వవిద్యాలయం భారత జాతీయ విద్యార్థి యూనియన్ కార్యాలయం 26వ తేదీనుండి వి- వి- కాలేజిలో ప్రారంభించబడుతుంది. ఇది ప్రతి దినిదినం లోను మధ్యాహ్నం 3 నుండి 5 వరకు (శుక్రవారాలు మినహా) తెలుపు దివాల్లో సాయంత్రం 5 నుండి 7 వరకు పనిచేస్తుంది-

సేరాలు-శిక్షలు

దొంగతనాలు
తగ్గుముఖం

దొంగతనాలు కొంత తగ్గుముఖం పట్టినవి. ఈ సంవత్సరం సెప్టెంబర్ 15 వరకూ 400 పెద్ద దొంగతనాలు జరిగినవి. అంతకు ముందు సంవత్సరం 800 దొంగతనాలు జరిగినవి అయితే చిన్నచిన్న దొంగతనాల విషయమై పరిస్థితి బాగు పడలేదు- పోలీసుల ఏర్పాట్లు చక్కగా ఉన్నప్పటికి రు. 30,000తో పరారై అవుచున్న యువకుని పట్టుకొన్నారనీ, రైల్వే పోలీసులు వర్తకార సంఘం నుండి పోయిన రు 11,000రు తిరిగిస్వాధీనపర్చుకొన్నామని డిప్యూటీ పోలీసు కమిషనర్ [నేరాలు] శ్రీ కె. రామచంద్రారెడ్డి అన్నారు.

గజదొంగ [illegible] అరెస్టు

రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ దామోదర రెడ్డి యింట నగల అపహరణ సందర్భంలో ప్రభాకర జోషి అను వానిని అరెస్టుచేయగా వాకిం వారాయణదాసు యింట రు. 3000 విలువైన అభరణాల దొంగతనం, మరో మూడు కేసులు బయటపడినవి

జోషి కొన్నరకు బొంబాయి పోలీసులు కూడ గాలిస్తున్నారట- అతడు అక్కడనుండి తప్పించుకొని హైదరాబాద్ వచ్చాడు. వ్యాపారిగా నటిస్తూ యిక్కడ తన "వ్యాపారాన్ని ప్రారంభించాడు.

రైల్వేబోర్డు కొత్తసభ్యులు

బైజిల్, కృపాల్ సింగ్‌ల
నియామకం

న్యూఢిల్లీ, అక్టో 23

నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే జనరల్ మేనేజర్ సి- బైజిల్, ఈస్టర్న్ రైల్వే జనరల్ మేనేజర్ కృపాల్ సింగ్ భారతప్రభుత్వరైల్వేబోర్డుసభ్యులుగా నియమింపబడినారు.

వీరు ఈపదవుల నవంబర్ 3 వ తేదీన స్వీకరిస్తారు.

—...

నంద్యాల పంచాయత్ సమితి ఎన్నికల్లో 5 గురు కాంగ్రెసు వాదుల ఓటమి

శ్రీ అయ్యపురెడ్డి (ఎం.ఎల్.ఏ)
నాయకత్వాన ఆదేశాల
ధిక్కరణ ఫలితం

నంద్యాల, అక్టో 23

నంద్యాల బ్లాకు పంచాయత్ సమితికి అర్గురు సభ్యులను కోఆప్టు చేసుకోడానికై నిన్న ఉదయం జరిగిన ఎన్నికల సందర్భంగా కొందరు కాంగ్రెసు వాదులు సంస్థ ఆదేశాల్ని ఉల్లంఘించినందున అర్గురు కాంగ్రెసు అభ్యర్థుల్లోనూ ఒక్కరే గెలిచారనీ మిగిలిన వారు స్వతంత్ర అభ్యర్థులు గెలిచారనీ తెలిసింది.

నంద్యాల బ్లాక్ పంచాయత్ సమితి క్రిందగల పంచాయత్ కమిటీల అధ్యక్షుల సమావేశం నిన్న ఉదయం సబ్ కలెక్టర్ శ్రీ శంకరన్ అధ్యక్షతన జరిగింది. పెరనలాలి గ్రామానికి చెందిన శ్రీ రేగటి చిన్న సుబ్బారెడ్డి (కాం) మాత్రం పోటీలేకుండా ఎన్నికయ్యారు. పోటీచేసిన అర్గురు కాంగ్రెసు అభ్యర్థులలోను ఇద్దరు ఓడిపోయి వారి స్థానే స్వతంత్రులు గెలిచారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం.ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతన కొందరు కాంగ్రెసు వాదులు ప్రత్యేకంగా అయ్యలూరులో సమావేశమై సంస్థ ఆదేశాల్ని ధిక్కరిస్తూ ఓటుచేసినందున స్వతంత్రులు గెలిచారని తెలుస్తున్నది

[పి. వి.]

బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుల ఎన్నిక

లండన్, అక్టోబర్ 23

బ్రిటిష్ లేబర్ పార్టీ డిప్యూటీ లీడర్‌గా అనూరిన్ బెవాన్ ఎన్నికయినారు. వీరివయస్సు 61 సంవత్సరాలు. లేబర్ పార్టీ వాయకునిగా హ్యూగైట్‌స్కెల్ 15 సంవత్సరాలు ఎన్నికయినారు. వీరి ఎన్నికగూడా పోటీలేకుండానే జరిగినది.

వరిధాన్య సేకరణ ఉద్దేశ విరమణ

విస్తృత ఆహారమండల నిర్మాణం దృష్ట్యా మైసూరు ప్రభుత్వ సంకల్పం

బెంగుళూరు, అక్టో 23

ప్రస్తుత కోటా కాలంలో మైసూరు ప్రభుత్వం వడ్లను సేకరించబోదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ డి. జట్టి తెలిపారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ జెట్టి రాష్ట్రప్రభుత్వం ధాన్యమును సేకరించడానికి కేంద్రం సుముఖముగా లేదనీ, అదికాక పెద్దఆహార మండలాన్ని కేంద్రం ఏర్పాటు చేయదలుస్తున్న ఈసమయంలోయిమ్మంలోగల రాష్ట్రమయిన మైసూరులో వడ్ల సేకరణ పనుతఉచితంకాదని అభిప్రాయపడినారు. మైసూరు ప్రభుత్వానికి 2 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసి కొరతను పూడ్చడానికి కేంద్రం అంగీకరించినదని అన్నారు- గతసంవత్సరం మైసూరు ప్రభుత్వం 50 వేల టన్నుల వడ్లను సేకరించింది.

చంద్రగోళ గర్భ పరిశోధన సుసాధ్యం

సోవియట్ శాస్త్రజ్ఞుని
అభిప్రాయం

మాస్కో, అక్టోబర్ 23

ప్రొఫెసర్ గియోర్గీ పాక్రోవ్‌స్కీ అనే సోవియట్ శాస్త్రజ్ఞుడు "సోవియట్ టెలివిజన్" అనే పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, చంద్రగోళ గర్భాన్ని పరిశోధించడంద్వారా తరిత్యా సుసాధ్యమని తెలియజేశారు. స్వయం చలిత డ్రిల్లింగ్ పరికరాల ద్వారానూ, చంద్ర మండలపు పొరల స్వభావాన్ని తెలుసుకునేందుకు స్వయం చలిత పరికరాలతోనూ, యీ పనిచేయవచ్చును

చంద్ర గ్రహోపరితలంపై వివిధ స్థలాల్లో చిన్నచిన్న పేలుళ్ళు జరిపి యీ ప్రేలుళ్ళవల్ల కలిగే తరంగాలు చంద్ర గ్రహగర్భంలో వ్యాపించడాన్ని మంచి సీస్మో గ్రాఫుల సాయంతో నమోదు చేయడం ద్వారా కూడా యీ పరిశోధనలు జరపవచ్చును.

ఇంకొక పద్ధతికూడావుంది. చంద్ర గ్రహోపరితలంపై అల్ట్రాసైలెట్ కాంతిని ప్రసరింపజేసి, అందువలన వివిధ పదార్థాలు వెలువరించే కాంతిని తగు పరికరాలద్వారా నమోదు చేయవచ్చును.

వ్యయంచలితశాస్త్రవిజ్ఞాన పరికరాలనుచంద్రగహంమీదదింపడానికితగిన రీతిలో వుండే రాకెట్‌ను ఎగురవేయగలిగినప్పుడు యీ పరిశోధనలు సాధ్యమవుతాయని ఆయన వ్రాశారు.

(ట్రాస్)

మద్రాసు కార్పొరేషన్‌పై రాజాజీ రిట్ పిటిషన్

తన పెన్షన్‌పై వృత్తిపన్ను
విధించినందుకు

మద్రాసు, అక్టోబర్ 23

రాజాజీ, తాను ప్రతి యేడాదికి పొందుతున్న 15 వేల రూపాయల పెన్షన్‌పై మద్రాసు కార్పొరేషన్ వారు ఏడాదికి వందరూపాయలవృత్తి పన్ను విధించినందుకు ఛాలెంజిచేస్తూ యీవేళ మద్రాసు హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

జస్టిస్ గణపతి పిళ్ళై రిట్ అంగీకరిస్తూ రెస్పాండెంటుగా పేర్కొనబడిన మద్రాసు మున్సిపల్ కమిషనర్‌కు 3 వారాల నోటీసు జారీ చేశారు-

రాజాజీ తన అఫిడవిట్‌లో వృత్తి పన్నువేసే అధికారమే కార్పొరేషనుకు ఉందిగాని పెన్షన్‌మీద పన్ను విధించే అధికారం లేదన్నారు.

కార్పొరేషను ఉపఎన్నికల్లో ముగ్గురి విరమణ

హైదరాబాద్, అక్టో 23

దగ్గాయూసఫైన్ నియోజకవర్గం నుండి ఐగురు, ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఇద్దరు మున్సిపల్ కార్పొరేషను ఉపఎన్నికలకయి పోటీలో నిలిచారు.

నేడు ఆఖరుదినంకావడంతో దగ్గాయూసఫైన్ స్థానంనుండి పి. దత్తాత్రి గుప్త, ఎస్. ఎం. జిలానీ, ఖైరతాబాద్ నుండి నియ్యాజ్‌బహాదర్ వారు పోటీ నుండి విరమించుకొన్నారు.

ఇప్పుడు పోటీపడుతున్న అభ్యర్థులు వీరు.

దగ్గాయూసఫైన్- హఫీజుద్దీన్, సిరాజుద్దీన్, అబ్దుల్ ఖాదర్: ఖాజా మొయినుద్దీన్, అనంతరెడ్డి, మహమ్మద్ పరార్ ఖాన్‌లు-

మొదటి పేజీ తరువాయి

ఓవమైన విషయం గనుక తైవాన్ ప్రభుత్వంతో వ్యవహరించుటకై పూర్తి వివరాలతై ఎదురు చూచినది- ఈలోగా 22 వ తేదీన ఫ్రెంచి ప్రభుత్వం ఈ సంఘటనపై ఒక మెమొరాండం పంపినది- అది వాస్తవానికి పూర్తి భిన్నంగా ఉన్నది- ఈ మెమొరాండం భారత ప్రభుత్వానికి అశ్చర్యాన్ని కలుగచేసినది- భారత పోలీస్ బృందమే తమ భూభాగంలోకి దొంగచాటుగా వచ్చినదని తమపై వారే దురాక్రమణను జరిపారని ఘర్షణకు వారే బాధ్యులని చైనీస్ ప్రభుత్వ వాదనఅయి ఉన్నది- ఈ మెమొరాండంలో చైనా తెలిపిన ఆక్షేపణను భారత ప్రభుత్వం అంగీకరించలేదు- చైనీయులు అరెస్టుచేసిన భారత పోలీసుల వెంటనే విడుదల చేయాలని భారత ప్రభుత్వం కోరినది- ఈ ప్రదేశంనుండి చైనీస్ సైన్యాన్ని ఉపసంహరించి తిరిగి ఇట్టి అవాంఛనీయ సంఘటన జరుగకుండా చూడాలని కోరుతూ చేసినది- మనకు కల్గిన నష్టపు పూర్తి వివరాలు అందిన తర్వాత చైనా ప్రభుత్వంనుండి నష్ట పరిహారం కోరబడగలదు—

ఈ సంఘటన చాలా తీవ్రమైనదని ఉభయదేశాల సంబంధాలు జాగుపడటానికి ఆటంకమని అధికారవర్గాలు భావిస్తున్నాయి- భారత భూభాగంలోనికి ప్రవేశించి దురాక్రమణ జరుపడమేకాక భారత శాసనాదరణ వారితో మర్దనకు దిగడం జరిగిన నష్టపు వివరాలు ప్రధాని తుసాయంత్రం తన మంత్రి మండలికి తెలిపారు- భారత రక్షణ మంత్రి స్వదేశంలో ప్రస్తుతం లేనందున ప్రధానియే రక్షణమంత్రాంగంతో సన్నిహిత సంబంధాన్ని ఉంచుకొంటున